


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

శనివారం | 28 | అక్టోబర్ | 2023 | పేజీలు : 12

## కేసీఆర్ సభకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా..
### ఒకరి మృతి : ఆరుగురికి తీవ్ర గాయాలు..





**కూసుమంచి, అక్టోబర్ 27(మనం న్యూస్):** మండలంలోని జీళ్లచెర్వులో శుక్రవారం జరిగిన సిఎం కేసీఆర్ సభకు హాజరయ్యేందుకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ఒకరు మృతిచెందారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని గైగోళ్లపల్లి నుంచి వస్తున్న ట్రాక్టర్ శివాలయం రోడ్ లో నాన్ తండా వద్ద డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పది మందికి తీవ్రంగా, కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అల్లి అనుసూర్య అలియాస్ కోటమ్మ(50) మృతిచెందింది. గాయపడిన వారిలో నర్సిరెడ్డి ,తురక యమున ,తేలు సావిత్రి ,అల్లి యాలాద్రి ,అమృతాచారి ,తురక నరసింహ ,తురక వెంకన్న ,మధుసూదన్ రెడ్డి ,నరసింహ చారి ,కోట ఎల్లమ్మ కోట మల్లమ్మ, ములుకూరు నర్సిరెడ్డి ,రాములమ్మ ,కోట రమ్య, ,కోటరామయ్య ,తదితరులు ఉన్నారు. ప్రాథమిక 2లో..

# కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తా..



- పూటకో పార్టీ మారేవారికి అవకాశమివ్వొద్దు
- మ్యానిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తాం
- పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- తుమ్మల, పొంగులేటిపై విమర్శలు

**ఖమ్మం, కూసుమంచి, అక్టోబర్ 27(మనం న్యూస్ ):** పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గానికి దళితబంధు పథకం అమలు చేసే బాధ్యత తీసుకుంటానని కేసీఆర్ పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. పూర్తి కరువు ప్రాంతమైన పాలేరు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టు కట్టి నీటిని పారించామని, ఇప్పుడు కరువే లేకుండా పోయిందని అన్నారు. ఏ పార్టీ, ఏ గవర్నమెంట్ ఏం చేసింది ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఇది చైతన్యం ఉన్న ప్రాంతం. కమ్యూనిస్టులు చాలాకాలం ఎమ్మెల్యేలుగా ఉన్న పని చేసిన ప్రాంతం. ఉద్యమాలు 2లో..



## రైతుబంధు వద్దన్నోళ్లకు బుద్ధి చెప్పాలి

- -24 గంటలు కరెంటు కావాలా.. 3 గంటలు కావాలా
- మహబూబాబాద్‌లో శంకర్ నాయక్ ను గెలిపించాలి
- మానుకోట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**మహబూబాబాద్, అక్టోబర్ 27(మనం ప్రతినిధి):** రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎంతోమంది నాయకులు పోరాటాలు చేశారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ 2లో..

## ఉద్ధండులకే టికెట్లు

- ఖమ్మం నుండి తుమ్మల
- పాలేరు నుండి పొంగులేటి
- పినపాక నుండి పాయం పోటీ
- మొత్తం 5 నియోజకవర్గాలకే అభ్యర్థుల ప్రకటన
- ఇంకా ఐదింటిలో పెండింగ్







**ఖమ్మం, అక్టోబర్ 27(మనం బ్యూరో):** కాంగ్రెస్ రెండో జాబితా విడుదలైంది. ఉమ్మడి జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక నుండి పాయం వెంకటేశ్వర్లు పోటీ చేయనున్నారు. మొదటి జాబితాలో మధిర, భద్రాచలం నియోజకవర్గాలకు పేర్లు ప్రకటించిన విషయం విదితమే. ఇంకా ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

**ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ఇటీవలనే కాంగ్రెస్‌లో చేరిన ఆయన తొలుత పాలేరు టికెట్ ఆశించారు. అధిష్టానం సూచనతో ఖమ్మంలో పోటీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అయినా మొదటి జాబితాలో పేర్లు ప్రకటించ బడలేదు. ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన తర్వాత ఖమ్మంలో తుమ్మల ప్రచారం ప్రారంభించారు. ఖమ్మంలోని ప్రముఖులను 2లో..

## కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

- మహబూబాబాద్ నుండి మురళీనాయక్
- పాలకుర్తి నుండి ఎం.యశస్విని –
- డోర్నకల్ పెండింగ్

**మహబూబాబాద్, అక్టోబర్ 27(మనం ప్రతినిధి) :** జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో రెండింటికి కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది. పాలకుర్తికి ఎం.యశస్విని, మహబూబాబాద్‌కి డాక్టర్ మురళీ నాయక్ పేర్లు ప్రకటించింది. డోర్నకల్‌ను పెండింగ్‌లో పెట్టింది. బిఆర్ఎస్ అభ్యర్థులుగా మహబూబాబాద్ నుండి శంకర్ నాయక్, పాలకుర్తి నుండి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డోర్నకల్ నుండి రెడ్యా నాయక్ పోటీ చేయనున్నారు. ఇప్పటికే వారు ప్రచారంలో ముందున్నారు. బిజెపి అభ్యర్థులుగా మహబూబాబాద్ నుండి జాటోత్ హుస్సేన్ నాయక్, డోర్నకల్ నుండి భూక్యా సంగీత, పాలకుర్తి నుండి లేగ రామ్మోహన్‌రెడ్డి పోటీ చేయనున్నారు.

## అసంబద్ధ వ్యాఖ్యలు

**నేను వచ్చాకనే మీ పార్టీ బలోపేతం**

**నా ఓటమికి కారణమెవ్వరో మీ అంతరాత్మకు తెలుసు**

**పువ్వాడ, కందాళను పక్కనపెట్టుకుని**

**పార్టీల మార్పు గురించి మాట్లాడడం హాస్యాస్పదం**

**కేసీఆర్ విమర్శలకు తుమ్మల కౌంటర్**



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం బ్యూరో):** పాలేరులో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ అసంబద్ధ వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఓడిపోయి ఇంటి దగ్గర వున్నోడిని తీసుకు వచ్చి మంత్రి పదవి ఇస్తే ఖమ్మం జిల్లాలో అయన పార్టీ కోసం చేసింది సున్నా అని, పాలేరులో స్వర్గీయ రామిరెడ్డి వెంకటరెడ్డి చనిపోతే వచ్చిన ఉప ఎన్నికల్లో అయన సతీమణికి టికెట్ ఇవ్వాలని నేను నిర్ణయం తీసుకుంటే తుమ్మల నాగేశ్వరరావు అడ్డుపడి నేనే పోటీ చేస్తానని నన్ను బతిమాలితే టికెట్ ఇచ్చి మేమంతా దగ్గర వుండి 40 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించామంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. నిజానికి ఆరోజు పాలేరులో పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోతే పార్టీ శ్రేయస్సు కోరి తాను పోటీ చేశానన్న సంగతి మర్చిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. నా పై ఇన్ని విమర్శలు చేసిన కేసీఅర్ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చినా 2లో..

# రైతుబంధు వద్దన్నోళ్లకు బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమం కోసం మీరందరూ కూడా అద్భుతంగా ఉద్యమం చేశారన్నారు. మనందరం కలిసి పోరాటం చేసాం. కాంగ్రెస్ ఎన్ని సార్లు మోసం చేసినా పట్టు వదలకుండా పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను, ఇతర విద్యా సంస్థలన్నీ ప్రారంభం చేసుకున్నామన్నారు. ఇది ఒక గిరిజన ప్రాంతం కాబట్టి ఇక్కడ కలెక్టర్ ఉండాలి, ఇక్కడ ఎస్పి ఉండాలని కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. యన్నవరం కాలువ చూస్తుంటే ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఎన్నికలలో ప్రజలు గెలవాలన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ రైతుబంధు వద్దంటుందన్నారు. భారతదేశంలో ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటలు లేదని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రమంతా పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు నిధులు ఇవ్వడంతో మున్సిపల్ చైర్మన్ పనుల నిర్మాణాలు చేపట్టారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. మూడోసారి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా బానోత్ శంకర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహబూబాబాద్ కు పరిశ్రమలు తీసుకురావాలని శంకర్‌నాయక్ కోరారని, అవి తప్పకుండా నిర్వహించుకుందామని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మానుకోటను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసంబద్ధ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లాలో వచ్చింది కేవలం కొత్తగూడెం సీటు మాత్రమే కదా అని గుర్తు చేశారు. ఆ తరుణంలోనే కదా మీరు స్వయంగా నా దగ్గరకు వచ్చి మూడు గంటలసేపు బతిమాలి మరీ నన్ను పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. నేనేమైనా పైరవీల కోసం, పదవుల కోసం మీ పార్టీలో చేరానా ? ఆరోజు పార్టీలో చేరేముందు కూడా పదవుల గురించి నేను మాట్లాడలేదు, కేవలం భక్తరామదాసు, సీతారామ ప్రాజెక్టుల గురించి పార్టీలో జాయిన్ అవుతున్నానని మీకు చెప్పింది నిజం కాదా ? దానికి మీరు ఒప్పుకున్నది నిజం కాదా ? ప్రశ్నించారు. శుక్రవారం నిండు సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉమ్మడి జిల్లాలో తాను బిఆర్ఎస్ పార్టీలోకి రాకముందు మీ పార్టీకి జెండా పట్టే కార్యకర్త లేడన్నారు. నేను చేరిన తరువాత 280 మంది సర్పంచులు, యంపిటీసీలు, జడ్పీటీసీలు, సొసైటి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీతో సహా వేల మంది కార్యకర్తలు హైదరాబాద్ వచ్చి మీ సమక్షంలోనే పార్టీలో చేరిన సంగతి మర్చిపోయి అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. అసలు 2018 ఎన్నికల్లో పాలేరులో నా ఓటమికి ఓటమికి కారణం ఎవరో మీ అంతరాత్మకు తెలుసు నన్నారు. మీ కొడుకు స్నేహితుడు పువ్వాడ అజయ్ ని మంత్రిని చేయడం కోసం, ధనదాహంతో ఆయనతో కలిసి వ్యాపారాలు, హైదరాబాద్ బాచుపల్లిలో మమత మెడికల్ కాలేజీ పెట్టుకోవడం కోసం స్వయంగా నీ కొడుకే నా ప్రత్యర్థికి డబ్బులు ఇచ్చి ఓడించింది నిజం కాదా ? ఈ విషయం నీకు తెలిసీ కూడా ఏమి చేయలేని అచేతన స్థితిలో నువ్వు వెళ్ళింది నిజం కాదా ? అని ప్రశ్నించారు. అంతే కాకుండా ఎన్నికలకు నెలరోజుల ముందు టికెట్లు కేటాయించి నియోజకవర్గాల్లో వారికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించింది నీ కొడుకు కాదా ?, పార్టీలో జరుగుతున్న అన్యధోరణులను ఎప్పటికప్పుడు మీకు చెప్పినప్పటికీ మీరు పెడచెవిన పెట్టి పార్టీ భ్రష్టుపట్టి పోవడానికి కారణం మీరు కాదా ? అన్నారు. ఇంత జరిగినా పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఎవరిని సంప్రదించకుండా అప్పటికప్పుడు నామా నాగేశ్వరరావు కు యంపి టికెట్ కేటాయిస్తే పార్టీకి కట్టుబడి ఆయన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించింది నిజం కాదా ? అని గుర్తు చేశారు. ఆ తరువాత జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో, రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తాను చేసిన కృషి ఏమిటో మీకు తెలియదా ? అని ప్రశ్నించారు. పార్టీలో ఎన్ని అవమానాలు జరిగిన పార్టీ విధానాలకు కట్టుబడి ఏరోజు పల్లెత్తు మాట అనలేదు ఇది నా సంస్కారమన్నారు.

ఇన్ని అవకాశవాద మాటలు మాట్లాడిన మీరు స్వయంగా భక్తరామదాసు ప్రాజెక్ట్ ప్రారంభానికి వచ్చినపుడు సభలో అపర భగీరథున్ని నేను కాదు ఇక్కడ తుమ్మల నాగేశ్వరరావు అని నా గురించి మీరు అన్న మాటలు ఇంకా పాలేరు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో పాలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వుందని మీరు నాకు ఇచ్చిన కితాబు ఇంకా పాలేరు ప్రజల గుండెల్లో నిక్షిప్తమై వుందనే విషయం మర్చిపోయి మీరు నాపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. 40 సంవత్సరాల మన ఇద్దరి సహవాసంలో నేనేంటో, నా నిబద్ధత ఏమిటో తెలిసి కూడా నా పార్టీ మార్పు గురించి ఇలాంటి నీతిమాలిన మాటలు మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. అసలు పదవుల కోసం, అవసరాల కోసం పార్టీలు మారిన పువ్వాడ అజయ్ కుమార్ కు గవర్నమెంట్ భూములు కట్టబెట్టి, కందాల ఉపేందర్ రెడ్డికి కాంట్రాక్టులు కట్టబెట్టి వాళ్ళను పక్కన పెట్టుకుని పార్టీల మార్పు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎవరి నిబద్ధత ఏమిటో ఖమ్మం జిల్లా ప్రజలకు బాగా తెలుసు నని, కొత్తగా మీరొచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాల్సిన పనిలేదు, ఇలాంటి నీతిమాలిన మాటలు మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించాలి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి



**సత్తుపల్లి అక్టోబర్ 27(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల షెడ్యూలు విడుదల అక్టోబర్ 9 నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వివిధ రాజకీయ పార్టీలు డోర్ టు డోర్ క్యాంపింగ్, పబ్లిక్ మీటింగ్, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు, సభలు, సమావేశాలకు, ఎన్నికల ప్రవర్తన నియమాలని అనుసరించి తప్పనిసరిగా ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని ఆయన అన్నారు, శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి గతం కంటే భిన్నంగా ఒకే చోట అన్ని పర్మిషన్లు లభిస్తాయని స్థానిక మీసేవ లో లేదా సువిధ సింగిల్ విండోయ్ మొబైల్ యాప్ ద్వారా రోజుకి 145 రూపాయలు చలానా చెల్లించి ఎటువంటి పర్మిషన్ అయినా తీసుకొని రాజకీయ పార్టీలు ప్రచారం నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు, లేకుంటే ఎన్నికల నియమావళి ఉల్లంఘన పార్టీల ముఖ్య నాయకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు, ప్రతి పర్మిషన్ కు 48 గంటల ముందు ఆన్లైన్లో అప్లై చేసి పర్మిషన్ తీసుకోవాలని ఒకే రోజు రెండు పార్టీలు వారు అప్లై చేసుకుంటే ముందు అప్లై చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు, ఇందుకుగాను స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి త్వరగా పర్మిషన్ ఇచ్చేలాగా కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘించినచో సి విజిల్ యాప్ ద్వారా లేదా 9032829032 కీ కాల్ లేదా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు అందిన 100 నిమిషాల వ్యవధిలోనే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐదు మండలాల్లో ఎంపీడీవోలు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేసే నగదు ఎప్పటికప్పుడు ప్రత్యేక బృందాధి కారులచే ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరుగుతుందని, ఇందుకు గాను నియోజకవర్గంలో 6 టీం లు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి ఖర్చు 40 లక్షలుగా నిర్ధారించినట్టు ఎన్నికల కమిషనర్ నిబంధనలో ఉన్నాయని అన్నారు. సత్తుపల్లి లో మీ ఓటు ఏ వార్డులో ఎక్కడ ఉన్నదో తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో జయరాం, మున్సిపల్ కమిషనర్ కే సుజాత, పట్టణ సీఐ జై మోహన్ బాబు, ఐదు మండలాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)



జరిగిన ప్రాంతం. నీతి, నిజాయితీతో, చిత్తశుద్ధితో, ప్రజల కోసం.. ప్రజల బాగు కోసం.. కులం, మతం లేకుండా సర్వజనుల సంక్షేమం కోసం ఎవరు పని చేశారో వారిని గెలిపిస్తేనే ప్రజలు గెలుస్తరు తప్పా.. డబ్బు కట్టల అహంకారంతో వచ్చేవాళ్లకు, పిచ్చి రాజకీయాలతో వచ్చేవాళ్లకో.. మాటలు మార్చేవారికో.. పూటపూటకో పార్టీలు మారేవారికి అవకాశం ఇస్తే.. వాళ్లు గెలుస్తరు తప్పా ప్రజలు ఓడిపోతారు' అన్నారు.

**బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రస్తావన**

సిఎం తన ప్రసంగంలో బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పలు అంశాలను సభికుల దృష్టికి తీసుకొచ్చారు. రేషన్‌కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్ల పెంపు, రైతుబంధు పెంపు తదితర అంశాలపై వివరంగా వివరించారు.

**పొంగులేటిపై ధ్వజం**

ఈ జిల్లాలో ఒకరిద్దరు ఇద్దరు బహురూపుల నాయకులు ఉన్నారు. వాళ్లకు డబ్బు అహంకారం ఉంది. డబ్బుతో మేం ఎవరినైనా కొనుగోలు చేయగలం. ఏదైనా చేయగలం అని అహంకారంతో మాట్లాడుతున్నారు. ఆ నాయకులు ఎవరు? పాలేరులో నిలబడాలని ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ వాకిలి కూడా తొక్కనివ్వమని మాట్లాడుతున్నారు. మీరందరు అనుకుంటే దుమ్ములేవ్వదా? అంటూ మాజీ ఎంపీ పొంగులేటి పేరెత్తకుండానే విమర్శలు గుప్పించారు. నాలుగు పైరవీలు, కాంట్రాక్టులతో సంపాదించి.. డబ్బు మదంతో ప్రజలనే కొంటం.. ప్రజాస్వామ్యాన్నే కొంటం అనే అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నారు. ఇది రాజకీయమా? దీన్ని రాజకీయం అనుకోవచ్చునా? ఇవాళ కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి.. మీ ఓట్లు తీసుకొని ఏమారిస్తే.. అదే చేయిపెట్టి కడుపులోని పేగులు లాగుతరు. ఆ మాట మరిచిపోతే దెబ్బతింటాం.. ఎటుకాకుండా పోతాం జాగ్రత్త అని పేర్కొన్నారు.

**ఓడిపోయి మూలన కూచుంటే...**

2014 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయి మూలన కూర్చుకంటే పిలిచి మంత్రిపదవి ఇచ్చిన. ఎంఎల్సి చేసిన. పాలేరు ఉప ఎన్నికల్లో గెలిపించాం. ఐదేండ్లు జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే పార్టీకి తుమ్మల చేసింది సున్న. ఖమ్మం జిల్లాలో కూడా ఒక్క సీటు రాకుండా చేశారంటూ విమర్శించారు. ఎవరు ఎవరికి ద్రోహం చేశారో, నష్టం చేశారో ఆలోచించండి. తుమ్మలకు బిఆర్ఎస్ అన్యాయం చేసిందా, లేక బిఆర్ఎస్‌కు తుమ్మల అన్యాయం చేశారా న్యాయం చెప్పాల్సింది మీరే. ఈ చరిత్ర అంతా మీ కండ్ల ముందు జరిగి ఉంది. ఇవన్నీ మరిచిపోలేం. ఇవాళ నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడితే రాజకీయం కాదు. అరాచకాలన్ని తిప్పికొట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధు, పలువురు ఎంఎల్‌ఏలు పాల్గొన్నారు.

# ఉద్దండులకే టికెట్లు

(మొదటి పేజీ తరువాయి)

మర్యాదపూర్వకంగా కలుస్తూ మద్దతు కూడగడుతున్నారు. తుమ్మల రాకతో కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. చేరికలు ఎక్కువయ్యాయి. మాజీ ఎంఎల్సి బాలసాని, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. గత పది రోజులుగా తుమ్మల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఖమ్మం టికెట్ ఆశించిన నగర అధ్యక్షులు జావిద్‌ను, పాలేరు టికెట్ ఆశించిన రాయల నాగేశ్వరరావును అధిష్ఠానం ఇటీవల ఢిల్లీకి పిలిపించి మాట్లాడింది. అంతా లైన్ క్లియర్ అయ్యాక తుమ్మల పేరును ప్రకటించారు.

**పాలేరు నుండి పొంగులేటి...**

పాలేరు నుండి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేయనున్నారు. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటించారు. తొలిసారిగా పొంగులేటి అసెంబ్లీకి పోటీ చేయనున్నారు. తొలుత ఆయన కొత్తగూడెం, ఖమ్మంలో పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. మారుతున్న సామాజిక సమీకరణాలలో భాగంగా ఆయన పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. ఇప్పటికే పాలేరులో పొంగులేటితో పాటు ఆయన సోదరుడు ప్రసాద్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు.

**పినపాక నుండి పాయం వెంకటేశ్వర్లు...**

పినపాక కాంగ్రెస్ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లు ఖరారయ్యారు. రెండో జాబితాలో ఆయనకు చోటు దక్కింది. గతంలో రెండు సార్లు ఎంఎల్‌ఏగా పని చేశారు. తొలుత సిపిఐలో ఆయన ఎంఎల్ఏగా గెలుపొందారు. అనంతరం కాలంలో వైసిపిలో చేరి ఎంఎల్ఏగా గెలుపొందారు. ఆ తర్వాత పొంగులేటితో పాటు బిఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పొంగులేటితో పాటు ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరి టికెట్ దక్కించుకున్నారు.

**5 స్థానాల్లో పెండింగ్**

ఇంకా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాలు పెండింగ్‌లో ఉన్నాయి. సత్తుపల్లి, వైరా, అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలకు అభ్యర్థులను ఇంకా కాంగ్రెస్ ప్రకటించలేదు. వామపక్షాలతో పొత్తు ఉన్న నేపథ్యంలో ఐదు సీట్లను పెండింగ్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. సిపిఐకి కొత్తగూడెం, సిపిఎంకు వైరా నియోజకవర్గాన్ని కేటాయించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో పాటు ఇల్లందు, అశ్వారావుపేట, సత్తుపల్లిలో బహుముఖ పోటీ ఉంది. వీటిలో ఎవరిని ఎంపిక చేస్తారనేది మూడో విడతలో గాని తెలిసే అవకాశముంది.

# కేసిఆర్ సభకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా..

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి తరలించినారు , ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సందర్శించారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# కోటి శివలింగార్చన వేడుకలో పాల్గొన్న పొంగులేటి ప్రసాద్ రెడ్డి

– కాశీలో అర్చనకు పంపే ప్రక్రియ అభినందనీయమని ప్రశంస



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 27(మనం న్యూస్) :** స్థానిక టీఎన్జీవోస్ కాలనీలోని శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన కోటి లింగార్చన వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలోని విజయ గణపతి, భ్రమరాంభిక దేవి, జ్ఞాన సరస్వతి లను దర్శించుకుని అక్కడి రామాలయంలో కూడా పూజలు చేశారు. దేవస్థానం కమిటీ బాధ్యులు, మహిళా భక్తులతో మాట్లాడి విశిష్టతలను తెలుసుకున్నారు. కోటి శివలింగాలను తయారుచేసి కాశీలో అర్చనకు పంపే గొప్పకార్యం చేపట్టడం అభినందనీయమని ప్రశంసించారు. కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని, పొంగులేటి శీనన్న అండగా ఉంటారని అభయం ఇచ్చారు.శివ పుష్కరిణి సందర్శన అమరలింగేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోనిశివ పుష్కరిణిని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు సందర్శించారు. ఇక్కడి ముత్యాలమ్మ, మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, సోము వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి చారి, గోపి, పి.ప్రభాస్, ఆలయ కమిటీ బాధ్యులు పోలవరపు ఆంజనేయులు, కోలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల్లో దారి ఇవ్వనందుకు రహదారిపై కందకం



**కారేపల్లి రూరల్, అక్టోబర్27 (మనం న్యూస్)ః** పక్కపక్క వ్యవసాయ భూములు కలిగి ఉండి ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటున్నామని, తమ వ్యవసాయ భూమిలో నుంచి ప్రత్యేకమైన దారి ఇవ్వనందుకు కక్షగట్టి కావాలని రహదారిపై కందకం తీశారని, తమకు న్యాయం చేయాలని పచ్చిపాల మల్లయ్య, పచ్చిపాల అశోక్ లు వాపోయారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల మల్లయ్య, పచ్చిపాల అశోక్ లు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అలియాతండా గ్రామంలో తమకు వ్యవసాయ భూమి ఉందని ఆ భూమికి వెళ్లే రహదారిని నాగేశ్వరరావు, ప్రభాకర్ రావు, చిరంజీవి, వెంకట్, భద్రయ్య, రామయ్యలు కలిసి తమ వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి మార్గం పై రెండు కందకాలు తీసి అడ్డుగా కంచవేశారని వాపోయారు. ఈ విషయమై వారం రోజులు క్రితమే కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, సదర వ్యక్తులపై కేసు సైతం నమోదయిందని అన్నారు. అయినా ఇదేవిధంగా మళ్లీ కందకాలు తీసి కంచవేయడం చేస్తున్నారని వాపోయారు. తమకు పక్కపక్క భూములు ఉన్నాయని అందరిలాగానే తమ పొలాల్లో నుంచి కాలిబాట రహదారి మార్గంగా ఉండేదని ప్రస్తుతం ప్రత్యేకంగా రహదారి ఇవ్వాలని లేకపోతే ప్రధాన రహదారి నుంచి పొలాలకు వెళ్లే దారిని కందకాలతో మూసివేస్తామని చెప్పి ఈ చర్యలు చేపట్టినట్లు బాధితులు భద్రయ్య, అశోక్, పేర్కొన్నారు. సుమారు 80 ఏళ్లకు పైగా తమ తాత ముత్తాతల నుంచి ఈ రహదారి మార్గంలోనే సుమారు 15 ఎకరాలకు సంబంధించిన రైతులు రాకపోకలు సాగించే వారిని ప్రస్తుతం ఇలా కందకాలు తవ్వడంతో పంటల పై ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

# దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు డిసెంబర్ 4న ఛలో డిల్లీ

–కోటి సంతకాల సేకరణః ఏఐఏడబ్ల్యుయు బికెఎంయు డిహెచ్పిఎస్ కెవిపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి) :** దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం డిసెంబర్ 4న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మంచికంటి భవన్ లో రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పై దాడులు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. మనువాదాన్ని పెంచడం కోసం ఆరెస్సెస్, బిజెపి పనిచేస్తున్నాయని, రాజ్యాంగం కల్పించిన దళిత హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవడం కోసం డిల్లీ కి తరలి రావాలని కోరారు. దేశం లో ఉన్న మొత్తం దళితులతో కోటి సంతకాల సేకరణ చేసి భారత రాష్ట్రపతి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేస్తామని తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమంలో విద్యార్థులు,యువజనులు, విద్యావంతులు, మేధావులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. తీర్మానాలు... ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి ఖర్చు చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, అంటరానితనం, కులవివక్ష నిర్మూలించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించాలని, దాడులు, హత్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, విద్య, వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులలో రిజర్వేషన్ కల్పించాలని, భూమి లేని దళితులందరికీ 3ఎకరాల సాగు భూమి, ఇండ్లు ఇవ్వాలని, దళిత బందు దళితులందరికీ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్ష నిర్మూలనకు రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని, విదేశీ చదువులకు అపరిమిత ఆర్థిక సాయం చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు పంపిణీ చేయాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో డీహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, డీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్నె రత్నకుమారి,కేవీపీఎస్ జిల్లా నాయకులు కొడిశాల రాములు, సీఐటీయూ నాయకులు భూక్యా రమేష్, రైతు సంఘం నాయకులు యు, నాగేశ్వరరావు, బి.చిరంజీవి, మామిడాల ధనలక్ష్మి, బరిగెల భూపేష్, మద్దెల విజయలక్ష్మి, బత్తుల వెంకటేశ్వర్లు,గడ్డం స్వామి, బాలక్రిష్ణ, సిద్దెల రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రురాలికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని సాయి మారుతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం నాయికన్ గూడెం గ్రామానికి చెందిన మారోజు భారతమ్మను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి వెంటభీష్మ చారి, అశోక్, నిమ్మర బోయిన సంతోష్, వెంకటాచారి, జనార్ధన్ ఉన్నారు.

## రమేష్ బాబుకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 27(మనం న్యూస్)ః** మండలంలోని తెట్టెలపాడు గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు పుసులూరి రమేష్ బాబును కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఖమ్మంలోని పూసులూరి నివాసానికి స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. బైపాస్ సర్జరీ అనంతరం కాస్త అనారోగ్యం బారిన పడినట్లు ఆయన వివరించారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించాలని ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్ష రెడ్డి, శివరామకృష్ణ ఉన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్)ః** నేలకొండపల్లి మండలం మంగాపురం తండా కు చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ భూక్యా పద్మాగోపితో పాటు మరో 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎంపీటీసీ తేజావత్ అరుణా కోటేశ్వరరావు, భూక్యా సీత్యా, ధీరావత్ బాలాజీ, దీరావత్ చెన్నానాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో పద్మాగోపితో పాటు భూక్యా నరేందర్, భూక్యా శంకర్, భూక్యా బాలాజీ, భూక్యా పాండు, భూక్యా శ్రీను, భూక్యా రోషయ్య, తేజావత్ వెంకటేశ్వర్లు, భూక్యా లాలు, నూనావత్ వెంకటేశ్వర్లు, భూక్యా నాగేశ్వరరావు, గుగులోతు వెంకట్రాం, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## మృతుల కుటుంబానికి రాయల సానుభూతి



**కూసుమంచి, అక్టోబర్ 27(మనం న్యూస్)ః** కేసీఆర్ సభకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మృతిచెందిన కుటుంబానికి టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు సానుభూతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ సభ అట్టర్ ఫ్లాఫ్ అయిందని, మంచినీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న గిరిజనుల గురించి ప్రస్తావన లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పై చేస్తున్న అసత్య ప్రచారాన్నీ ఖండిస్తున్నామని అన్రాఉ. రైతు బంధు, పెన్షన్, ఉద్యోగాలు జీతాలు, కళ్యాణిలక్ష్మి, చెక్కులను నవంబర్ 3 వరకు చెల్లించాలని డిమాండ్ చేశారు తప్ప అసలు ఇవ్వవద్దని అనలేదని పేర్కొన్నారు. మీరు వాగ్దానం చేసి,రైతు రుణమాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, నిరుద్యోగ భృతి ఒక్కొక్కరికి ఐదు సంవత్సరాలు కలిసి 1,80,000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యాదవలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టలేదన్నారు. అదేవిధంగా సభ కు వస్తు చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, చనిపోయిన వారికి పది లక్షల రూపాయలు చెల్లించాలని, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

# ఎంసెట్‌లో అర్హత సాధించిన వారికి నర్సింగ్ కోర్సులో సీట్లు ఇవ్వాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ డిమాండ్

**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** ఎంసెట్‌లో అర్హత సాధించిన వారికి బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో సీటు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ డిమాండ్ చేశారు. బిఎస్సీ నర్సింగ్ కోర్స్ చదవడానికి 2023-24 విద్యా సంవత్సరానికి విద్యార్హతలుగా మెనజ్మెంట్ కోటా సీట్ కోసం నీట్ పరీక్ష, గవర్నమెంట్ కళాశాలలో కోటాను ఎంసెట్ ఉతీర్ణత పొందాలని నిర్ణయించారని, కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఎంసెట్ లో అర్హత మార్కులని 50 శాతం ఉండాలని నిర్ణయించి 63 వేల ర్యాంక్ వరకు విద్యార్థులకి మాత్రమే అడ్మిషన్లలో అవకాశం కల్పించిందని, దీనివల్ల చాలా మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని తెలిపారు. 63 వేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చినవాళ్లు యూనివర్సిటీ కోటాలో అవకాశం లేదని, ప్రైవేట్ కళాశాలలో మెనేజ్మెంట్ కోటా లో సీట్ కోసం ప్రైవేట్ కాలేజీల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. కనీసం చివరి కౌన్సెలింగ్ లో పర్సంటేజీతో సంబంధం లేకుండా ఆంధ్రప్రదేశ్ లో లాగా ఎంసెట్ రాసి ఉతీర్ణత పొందిన వారికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది నర్సింగ్ చెయ్యాలని నీట్ పరీక్ష రాసి అర్హత లేదని ఈ విద్యాసంవత్సరాన్ని కోల్పోతున్నారని, విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం, యూనివర్సిటీ, నర్సింగ్ కౌన్సిల్ తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# న్యూ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నూతన కమిటీ ఎన్నిక

**వైరా, అక్టోబర్ 27(మనం న్యూస్):** గంపలగూడెం మండలం, అర్లపాడు గ్రామంలో యావే స్వామి వారి దేవస్థానం లో న్యూ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఇరు రాష్ట్రాల పాస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశం లో సంస్థ నాయకులు మాట్లాడుతూ సొసైటీ స్థాపించి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ రెండు సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిందని అన్నారు. ఇంకా సామజిక కార్యక్రమాలను చేపట్టేందుకు బలమైన నాయకత్వం అవసరమని అన్నారు. ఇప్పటి వరకు పనిచేసిన కమిటీ ని రద్దు చేసి క్రొత్త కమిటీ ని ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనకమిటిని ఎన్నుకోవడం జరిగింది. న్యూ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షులు గా ఎల్డర్. వేంపాటి అబ్రహం మణిరత్నం, ఉపాధ్యక్షులు గా ఎల్డర్. గొల్లమందల సుధాకర్ రావు, ప్రధానకార్యదర్శి గా ఎల్డర్. ఆదూరి ఆనందం, సహాయ కార్యదర్శి గా పాస్టర్. ముంజల యిర్మీయా, కోశాధికారి గా పాస్టర్. ఇండ్ల ఇస్సాకు, కమిటీ సభ్యులు కంచపోగు రత్నాకర్, కంచపోగు రాజారావు, దేవసహాయం, పాస్టర్.మురళీ మోజెస్,శాంసన్, పాస్టర్ ఇనపనూరి ప్రకాశరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ట్రాక్టర్ బోల్తా ఘటనకు బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహించాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- అనసూర్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు
- బాధిత కుటుంబానికి రూ. 50లక్షలు ఇవ్వాలని డిమాండ్

**కూసుమంచి, అక్టోబర్ 27(మనం న్యూస్):** కూసుమంచి మండలం నాన్ తండాలో జరిగిన ట్రాక్టర్ బోల్తా ఘటనకు బీఆర్ఎస్ పార్టీనే నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన అనసూర్య మృతదేహాన్ని కూసుమంచిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని యువనేత పొంగులేటి హర్షరెడ్డితో కలిసి పరామర్శించారు. రక్తమోడిన శరీరాలతో , తీవ్రగాయాల బాధతో రోధిస్తున్న వారితో పాటు ఆవేదన వ్యక్తం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనపై పొంగులేటి శీనన్న కలత చెందారని, పలుమార్లు ఇక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని, ఖమ్మం వచ్చాక స్వయంగా ఆయనే వారిని కలిసి పరామర్శిస్తారని తెలిపారు. ఈ ప్రమాదంపై ప్రజా ప్రతినిధులు, సీఎం స్పందించకపోవడం సరికాదని అన్నారు. అందరూ ధైర్యంగా ఉండాలని, పూర్తిగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఘటనకు బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహిస్తూ చనిపోయిన అనసూర్య కుటుంబానికి రూ. 50లక్షలు, క్షతగాత్రులు ఒక్కొక్కరికి రూ. 10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి, జొన్నల గడ్డ రవి, తమ్మినేని నవీన్, హాఫీజ్, బారి వీరభద్రం, సుధాకర్ రెడ్డి, మంకెన వాసు, మదాసు ఉపేందర్, రామి రెడ్డి, మనోహర్, జనార్ధన్ గౌడ్, మచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.



# లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై అవగాహన సదస్సు

.. ఆడపిల్లలను రక్షించటం మనందరి బాధ్యత
...డిప్యూటీ డెమో అధికారి ఎండి ఫైసుద్దిన్

**చర్ల, అక్టోబర్ 27( మనం న్యూస్ ):** సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిప్యూటీ డెమో ఎండి,ఫైసుద్దీన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు ఎమ్.ఎల్. హెచ్. పి లకు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.గర్భస్రావాలను ఆపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పి.సి.పి.ఎన్.డి.టి.యాక్ట్ ను చట్టం చేసిందని, ఈ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే డాక్టరుకు, చేయిస్తే ఆ కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తారని చెప్పారు.డాక్టర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్లు నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో పాటు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. గ్రామాలలో చట్ట విరుద్ధంగా గర్భస్రావాలు చేసిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని, గ్రామాలలో అటువంటి గర్భస్రావాలు జరగకుండా చూడాలని లింగ నిష్పత్తిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, అదేవిధంగా ఆడపిల్లలను గర్భంలోనే చంపకుండా చూడాలని వారి ఎదుగుదలకు మనము దోహదపడాలని, ఆడపిల్లను రక్షించటం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.మౌనిక డిప్యూటీ డెమో నాగలక్ష్మి ,హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెచ్ ఈ ఓ బాబురావు,హెల్త్ సూపర్వైజర్లు కనకదుర్గ అమ్మాజీ, ఏఎన్ఎంలు, ఎమ్ ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలకు ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శ

..త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్ష



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** ఖమ్మం ఆరోగ్య ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రైతు బంధు జిల్లా సమన్వయ సమితి సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావును శుక్రవారం బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పరామర్శించారు. సంబంధిత డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. జాగ్రత్తగా ఉండాలని ఎన్వీ కి సూచించి, ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. నామ వెంట వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ , పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, వైరా జెట్పీటీసీ నంబూరి కనకదుర్గ, పార్టీ ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, యాతాకుల భాస్కర్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

# దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు



**మధిర, అక్టోబర్ 27(మనం న్యూస్):** మధిర మండలం నక్కలగరుబు(బుచ్చిరెడ్డిపాలెంలో) దోర్నాల ధానమ్మ ఇటీవల మరణించడంతో ఆమె దశదిన కర్మకు మధిర బి.ఆర్.ఎస్ నాయకులు హాజరై నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు,బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, నాయకులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, కూన నరేందర్ రెడ్డి, కటికల సత్యనారాయణ రెడ్డి, మునగ వీరబాబు,శీలం లక్ష్మయ్య,దోర్నాల కృష్ణ,దోర్నాల ఆదాము తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వండి

## మీ సేవకుడిగా పని చేస్తా...



**మధిర, అక్టోబర్ 27(మనం న్యూస్):** మధిర ఎమ్మెల్యేగా ఒక అవకాశాన్ని ఇస్తే మీ సేవకుడిగా పని చేస్తానని అందుబాటులో ఉండే నాయకుడు కావాలో హైదరాబాదులో ఉండే నాయకుడు కావాలో ఒక్క నిమిషం ఆలోచించుకోవాలని నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు మధిర పట్టణ పరిధిలో ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు.శుక్రవారం మధిర పట్టణ పరిధిలో పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలలో మార్పు మొదలైంది

### స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ ప్రచారం

**మణుగూరు, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ శుక్రవారం ప్రచారం కొనసాగించారు. ప్రతి షాపు షాపు తిరిగి పాల్వంచ దుర్గ తో మార్పు మీ నుండే మొదలైంది అంటూ కొత్త అభ్యర్థి కొసం పినపాక నియోజకవర్గాలు ప్రజలు ఎదురుచూస్తున్నారని పాల్వంచ దుర్గ తో అన్నారు. రెండుసార్లు పాయం రెండుసార్లు రేగా గెలిచిన నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ చేసిన గొంగళి అక్కడ లాగా ఉందని షాపు యాజమాన్యాలు ఆమెతో ఆవేదన వ్యక్తం చేశారు. పినపాక స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిగా చదువుకున్న విద్యార్థులని ఒక్కసారి నాకు ఒక అవకాశం ఇచ్చి చూడండి నిత్యం పలు సమస్యల పై పోరాటం చేస్తూనే నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్నాను ఇప్పటికి నాకు ఏ పదవి లేకుండా గిరిజన నేతలతో పాటు గిరిజనులకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కోర్టు కేసు వేయడం జరిగింది. 86 మందికి ఉచిత విద్య అందించాలా కృషి చేసాం సాంబాయిగూడెం, రామానుజవరం , కొండాయిగూడెం, భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ కింద పోయిన భూ నిర్వాసితులకి ఇప్పటి ఉన్న మార్కెట్ వ్యాల్యూ ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోర్టు ఆర్డర్ ఇచ్చింది.మణుగూరు మున్సిపాలిటీ నీ మణుగూరు గ్రామ పంచాయతీ గా మార్చి వందరోజులు పని కల్పించడం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను



కావున ఒక్క అవకాశం ఇవ్వగలరని మనవి.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ప్రముఖ లాయర్ కర్నే రవి, యువ న్యాయవాది జీ. నాగార్జున రెడ్డి, బి.అశోక్ ,లోకేష్ శివ శంకర చారి,దారజ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పౌర సరఫరాల శాఖ మరియు సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డిఆర్డిఓ, సహకారశాఖ, జిసిసి, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు, రైస్ మిల్లర్స్, రవాణా అసోషియేషన్ సభ్యులతో వానాకాలం ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందనే అంచనాతో 159 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుగాలం క్రమించి రైతన్న పండించిన దాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2203, బి గ్రేడ్ రకం 2183 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. రైతులు మద్దుతు ధర పొందేందుకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్తా, తాలు, పొల్లు, పొట్టు, మట్టి లేకుండా శుభ్రపరిచి విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. కౌలు రైతులు ధాన్యం విక్రయానికి మండల వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రం జారీ చేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఆంతర నియంత్రణ కు



సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ధాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతు సమాయత్తం అయితేనే కొనుగోలు ప్రక్రియ సజావుగా, సులభంగా జరుగుతుందని తెలియచేశారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గడిచిన రెండు సీజన్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాన్యం కొనుగోలు చేశామని, అదే తరహాలో ఈ దఫా కూడా దాన్యం కొనుగోలు చేయు విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. వరికోతలు జరుగుతున్న ప్రాంతాలను బట్టి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్నీ సంచులు ఇవ్వాలని చెప్పారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, జిసిసి మేనేజర్ విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి అలీం. రైస్ మిలర్ అసోషియేషన్ నుండి ఆనందరావు పాల్గొన్నారు.

# గ్రామాలకందని ప్రాథమిక వైద్యం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 27 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండలం లో కొన్ని గ్రామాలకు ప్రాథమిక వైద్యం అందుబాటులో లేదు. సారపాక, తాళ్ళగొమ్మూరు, కోయగూడెం, మోతే, ఇరవెండి గ్రామాలకు ప్రాథమిక వైద్య కేంద్రం ప్రభుత్వ వైద్యశాల దూరంగా ఉన్నాయి. మండలంలో పారిశ్రామిక కేంద్రంగా పేరుగాంచిన సారపాక పట్టణ వాసులకు చుట్టు పక్కల గ్రామాలకు ప్రాథమిక వైద్యం అందని ద్రాక్ష లాగా మిగిలిందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఎంతో అభివృద్ధి చెందిన సారాపాక పట్టణం లో ప్రాథమిక వైద్య కేంద్రం లేకపోవడం నిరుపేదలకు ఇబ్బందిగా మారింది. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికో, బూర్గంపహాడ్ భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి పరుగులు తీయవలసిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. సీజనల్ వ్యాధులతో ఇంటికి ఒక్కరు చొప్పున జ్వరాల కోరల్లో చిక్కుకుని ప్రైవేటు ఆసుపత్రుల్లో నానా అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం 42000 సారపాక పరిసర ప్రాంతాల జనాభా ఉంటుంది. స్థానికులతో పాటు వివిధ పనులు చేసుకోవడానికి వచ్చిన వారు కూడా ఇక్కడ నివసిస్తున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే స్థానికులతో పాటు తాళ్ల గుమ్మూరు కోయగూడెం మోతే ఇరవెండి




గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందని దురాభారం తగ్గుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. స్థానిక రాజకీయ ప్రముఖులు స్పందిస్తూ జటిలమైన సమస్యగా గుర్తించి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయా గ్రామాలా ప్రజలు సవినయంగా కోరుతున్నారు.

# పాలేరు నియోజకవర్గంలో నా పుట్టిన రోజు వేడుకలు జరపొద్దు

### – అభిమానులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన
### – నాన్ తండాలో జరిగిన ఘటనకు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిర్ణయం

**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి మండలం నాన్ తండాలో జరిగిన ట్రాక్టర్ బోల్తా ఘటనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన



పుట్టినరోజు సందర్భంగా నియోజక వర్గ వ్యాప్తంగా వేడుకలు జరపాలని ఆయన అభిమానులు నిర్ణయించిన నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దుర్ఘటన జరిగి బాధిత కుటుంబాలు ఆవేదనలో ఉంటే పుట్టిన రోజు వేడుకలను జరపడం భావ్యం కాదన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అభిమానులను కోరారు.

# 7 స్థానాల్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పోటీ

### ప్రకటించిన కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు, సాదినేని



**ఇల్లందు, అక్టోబర్ 27 (మనం న్యూస్):** రాష్ట్రంలో 7 స్థానాల్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పోటీ చేస్తుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు ఆవునూరి మధు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇల్లందులో మోకాళ్ళ కృష్ణ, పినపాకలో ఈసం కృష్ణ, మహబూబాద్ లో బట్టుబిన్నమ్మ, ములుగులో సమ్మక్క, నర్సంపేటలో మొగిలిప్రతాపరెడి, మంచిర్యాలలో అందే మంగ, నిజామాబాద్ లో అర్బన – మస్కాలర్ శివకుమార్ లు పోటీ చేయనున్నారని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌని ఐలయ్య. గాదె ఝాన్సీ, గోవర్ధన్, ముక్తి సత్యం పాల్గొన్నారు.

# మచ్చలేని నేతగా పేరొందిన మోకాళ్ల కృష్ణ ఇల్లందులో పోటీ

**ఇల్లందు, అక్టోబర్ 27 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ ఆవునూరి మధు శుక్రవారం ప్రకటించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ళకృష్ణ మచ్చలేని నాయ కుడిగా పేరొందారు.



ప్రస్తుత మాణిక్యారం సర్పంచ్ గా పని చేస్తున్న ఆయన చిన్ననాటినుండే సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన అంకిత భావాన్ని గుర్తించిన పార్టీ, ప్రజలు గత రెండు దఫాలుగా మాణిక్యారం సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. ఇప్పుడు మూడోసారి ఎన్నికలలో పోటీ చేసి మరీ గెలిచాడు. పూర్తి స్థాయి ఏజెన్సీ ప్రాంతమైన మాణిక్యారం గ్రామపంచాయతీని ఎంతో చిత్తశుద్ధితో అభివృద్ధి పథంలోకి నడిపించాడు. అవినీతి మచ్చలేనిప్రజానాయకుడిగా పేరొందారు.

**నిర్బంధం.. :** ఉద్యమంలో ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న క్రమంలో తనపై ఆరు కేసులు పోలీసులు నమోదు చేశారు. అవన్నీ కోర్టులో కొట్టి వేయబడ్డాయి. ప్రస్తుతం కేసులు తనమీద లేవు .తనది పెద్ద ఉమ్మడి కుటుంబం. కుటుంబం మొత్తం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాజకీయాలను, మోకాళ్ళ కృష్ణను అనుసరిస్తోంది. పార్టీ రెండు దఫాలుగా చీలిక జరిగినప్పుడు న్యూ డెమోక్రసీ పార్టీ వెనకాల దృఢంగా నిలబడ్డాడని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు.

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ...

...కాంగ్రెస్ పార్టీ విధానం ఏంటో కర్ణాటక రైతుల కష్టాలు చుస్తే తెలుస్తోంది....

... రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ....



**ఇల్లందు, అక్టోబర్ 27 (మనం న్యూస్):** రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు పట్టణ ఇంఛార్జి సుదీర్తొత్త. వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి పేర్కొన్నారు. ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్లోని ఐతా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలనను ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ 2023 అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బారాస పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ధైర్యంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సంక్షేమ పథకాల మీద తన అక్కసు వెళ్లగక్కారనీ బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులకు మేలు చేసే పథకాల మీద వరుసగా విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి మీద ధ్వజమెత్తారు.. మొన్నటికి మొన్న దళితుల స్వావలంబనే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ దళిత బంధు పథకం ద్వారా దళితులు ఆర్థికంగా లబ్ధి చెందకుండా ఉండేందుకు దళితులను వెన్నుపోటు పొడిచే విధంగా దళిత బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ లేఖలు రాసి దళితుల మీద ఉన్న కక్షను కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లగక్కారని అన్నారు. అంతేకాకుండా దేశానికి అన్నం పెడుతున్న రైతన్న మీద కూడా విషం చిమ్ముతూ రైతుబంధు పథకం దండగ రైతుబంధు పథకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ డబ్బులు దుబారా చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు కరమైనవని అన్నారు. రైతుల పక్షాన ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలవలేదని దేశ రాజధాని సరిహద్దు ఢిల్లీలో ఎందరో రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించిన కూడా వారికి ఏనాడూ కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది లేదని రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. ఇదివరకే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ దండగా వాళ్లకు కేవలం మూడు గంటల కరెంటు ఎక్కువే అని రైతుల పట్ల ఉన్న నిర్లక్ష్యపు ధోరణిని వెళ్లగక్కారని ఇటువంటి వారు నేడు గ్యారంటీలను కార్డులతో వారంటీలతో ఓట్లు దండుకొని అధికార దాహంతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నం పెట్టే రైతన్న మీద విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీని చిత్తగా ఓడించి గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు...ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుదీర్ తోత్త, బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత లాల్ సింగ్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఇంచార్జ్, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ ఎస్కే అబ్దుల్ నభి, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ కమిటీ ఇన్చార్జ్ మంచి కంట్ల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా కమిటీ ఇన్చార్జ్ నెమలి ధనలక్ష్మి, బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి సనా రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు రైతు బీమా కావాలంటే

# బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి

–గడపగడపకు బి.ఆర్.ఎస్ పథకాలు
– తన హయాంలోనే నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు
– అభివృద్ధికి...అభివృద్ధి నిరోధకులకు మధ్య యుద్ధం ఇది
– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** రైతుబంధు రైతు బీమా కావాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో హేమచంద్రపురం, తెలగరామవరం తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వనమా మాట్లాడుతూ, కొత్తగూడెంలో 50000 మంది ప్రభుత్వ లబ్ధిదారులు 5న కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. గడపగడపకు బి.ఆర్.ఎస్ పథకాలు అమలవుతున్నాయని, కొత్తగూడెం అభివృద్ధికి సాయశక్తుల పనిచేసానని, తన హయాంలోనే నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు మంజూరు చేయించానని, అభివృద్ధికి అభివృద్ధి నిరోధకులకు మధ్య యుద్ధం జరగబోతోందని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదల అభివృద్ధి, అభ్యున్నతి కోసమేనని ఆ విషయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి తెలుసని కొత్తగూడెం నియోజకవర్గఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వనమా నియోజకవర్గంలో విస్తృతగా పర్యటిస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం, కారుకొండ రామవరం, తెలగ రామవరం, గడ్డి గుట్ట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకొని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ ల కొత్తగూడెం పాల్వంచ లను సుందరంగా తయారు చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరుతుందని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు 50,000 మంది ఉన్నారని అన్నారు. మూడోసారి కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రానున్నదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రతి గ్రామానికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి వర్తింపజేయడంతో పాటు ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తానన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 3 వేల పెన్షన్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాన్ని రూపొందించాలని పేర్కొన్నారు. పెన్షన్లను పెంచడంతోపాటు రైతు బీమా రైతు బంధు పథకాలను కూడా పెంచడం జరుగుతుందన్నారు. నవంబర్ 5వ తేదీన కొత్తగూడెంలో కెసిఆర్ పర్యటించిన ఉన్నారని ఆరోజు నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అలింకో సంస్థ సహకారంతో వీల్ చైర్లు పంపిణీ



**కల్లూరు అక్టోబర్ 27(మనం న్యూస్):** మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆలింకో సంస్థ సహకారంతో వీల్ చైర్లు, ఎమ్మార్ కిట్లు, చెవిటి మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి పాల్గొని వీల్ చైర్లు, ఎమ్మార్ కిట్లు, చెవిటి మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు చేయూతగా ఆలింకో సంస్థ సహకరించడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ మాగంటి ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు శ్రీను, స్పెషల్ ఎడ్యుకేటర్ వై సుధారాణి, కె సృజన, సిసిఓ షాబి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కీర్తి, సీఆర్పీ రాము మరియు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మాల మహానాడు ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్ష, తెలంగాణ మాలల ఉనికి వెరసి 2006 అక్టోబర్ 27న జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరు నాగారం కేంద్రంగా పురుడు పోసుకున్న తెలంగాణ మాల మహానాడు అంచలంచెలుగా నేడు జాతీయ మాలమహానుడిగా విస్తరించిందని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామంలో తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లి రవివర్మ మాట్లాడుతూ దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ, మాలల అస్తిత్వమే లక్ష్యంగా బుద్ధుడు, పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకువెళ్లడంలో సైనికుల పనిచేస్తున్నారని తెలియజేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాయపూడి రామ్ కుమార్, సలవాది యశ్వంత్, పెరుమల్ల రాజు, అవిటి గిరి, పగిడిపల్లి రాహుల్, పిల్లి నితిన్, పగిడిపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భక్తుల రద్దీ



**కారేపల్లిరూరల్, అక్టోబర్27 (మనం న్యూస్):** విజయదశమి పర్వదిన సందర్భంగా మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర శుక్రవారం 5వ రోజు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. స్వల్ప రద్దీ ఉండడంతో శుక్రవారం భక్తులు ప్రశాంతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కాగా ఈ సంవత్సరం రికార్డ్ స్థాయిలో వాహనాలు దసరా సందర్భంగా వాహన పూజకు వచ్చాయని స్థానికులు పేర్కొంటున్నారు. కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సు పుష్పాల రామారావుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ పర్సా పట్టాభి రామారావు, ఏవో వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ మరో రెండు రోజులు పాటు జాతర కొనసాగుతుందని, భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకొని, తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఘరానా మోసం ఆరోపణ లు అవాస్తవం

కావాలనే మా కుటుంబం పై కక్ష్య గట్టి దుష్ప్రచారం చేస్తున్నారు
అభిరామ్ అనే వ్యక్తి నుండి మాకు ప్రాణహాని ఉంది
రక్షణ కల్పించండి భాదితులు నార్ల మల్సూరు




**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** మా కుమార్తె అయిన నార్ల మౌనిక మీద చేసిన ఆరోపణలు సరైనవి కావని చైన్ సిస్టం లో పెట్టిన డబ్బులను మాకు ఇచ్చినట్లుగా చూపించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఖానాపురం వాస్తవ్యులు నార్ల మల్సూర్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌనిక ఎస్టేట్ లేదని అది ఒక ఫారం అని అది ఓన్లీ బ్యాంక్ ఎకౌంట్ అని అన్నారు . ఆభరణ జ్యూయలరి, సురక్ష ట్రేడింగ్ పేరుతో బారి మోసం చేసి బోర్డు తిప్పేసిన కంపెనీ చూపించి ఏమి తెలియని అమ్మాయిని అనవసరంగా దీంట్లోకి లాగి మా పిల్ల జీవితాన్ని నాశనం చేస్తున్నారని వాపోయారు. మాయ మాటలు చెప్పి , మోస పూరితంగా ఆడపిల్లను అడ్డుపెట్టుకుని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక ఆధారాలు మా దగ్గర ఉన్నాయని ఇదంతా కావాలని చేస్తున్నారని అన్నారు . సురక్ష ట్రేడర్స్ ద్వారా పెట్టుబడి పెట్టిన నగదుకు ఆర్నెళ్లలో రెట్టింపు ఇస్తామని ఆశ పెట్టగా అభిరామ్ టీం ద్వారా 40 లక్షలు కట్టారని ఆ తర్వాతకి కంపెనీ మూసివేశారని . ఖానాపురం పోలీస్ స్టేషన్లో కంపెనీ పేరు మీద ఎఫ్ఐఆర్ అయిందని అన్నారు. ఆ తర్వాత కి పోలీసు వారు పిలిపించి అడగగా సురక్ష ట్రేడర్స్ కంపెనీ ద్వారా 14 లక్ష రూపాయలు వచ్చినయని మిగతా డబ్బుల కోసం నార్ల మౌనిక ను బలవంతంగా ఒత్తిడి చేయగా 100 బాండ్ పేపర్ మీద నవంబర్ 10వ తారీకు ఇస్తామని పోలీసు వారి సమీక్షంలో రాసిచ్చామన్నారు. దీంతోపాటు రెండు ఎంప్టీ చెక్కులు మరియు 10 లక్షల రూపాయలు ఇచ్చామని అన్నారు . ఈ నెల 25వ తారీఖున మా కుమార్తె అయిన నార్ల మౌనిక ది పూల పండ్లు జరుగుతున్న సమయంలో కావాలని గోరింట్ల అభిరామ్ అనే వ్యక్తి ఇంటి దగ్గరికి సంబంధం లేని వాళ్ళని ఇంటికి తీసుకువచ్చి దుర్భాషలాడు తూ గొడవ చేశారని, దాంతో పెళ్లి ఆగిపోయిందని మా పిల్ల భవిష్యత్తు ఆగం చేశారని , మా పిల్ల సూసైడ్ చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు . తెలుసుకొని కావాలని వచ్చి మా పరువు కి భంగం కలిగించారని పేర్కొన్నారు . నా పిల్లకు జరిగిన అన్యాయం భవిష్యత్తులో ఎవరికి జరగకుండా ఉండాలంటే వారి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . నా కుటుంబానికి ఎటువంటి ప్రాణహాని జరగ కుండా చూడాలని, నాకు నా కుటుంబానికి ఏది జరిగినా దానికి బాధ్యులు వారే అని తెలిపారు . మీరు రెండు కోట్ల రూపాయలు పెట్టామని ఆరోపించారు కదా అది నిజమే అని నిరూపించగలరా మీరు ఎక్కడికి రమ్మ ంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం . నేలకొండపల్లికి చెందిన వాసం రాధాకృష్ణ అనే వ్యక్తికి దీనికి సంబంధం లేకపోయినా ఉన్నట్టుగా సృష్టించారని పేర్కొ న్నారు . ఈ కార్యక్రమ ంలో సుజాత , వెంకన్న , వీరబాబు , మంగయ్య తదితరులు పాల్గొన్నారు .

# పదేళ్లయినా నేషనల్ హై వే పనులు పూర్తి కాలేదు

...ముర్రేడు రెండవ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు ? ... బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** పదేళ్లయినా నేషనల్ హై వే పనులు పూర్తి కాలేదని, దీనికి కారకులెవరని, రాజకీయాలలో పాతతరం నాయకులు ఉండడం వల్లే మూసధోరణిలో కొత్తగూడెం అభివృద్ధి మూలనపడిందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఎంజీ రోడ్డు నుంచి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ, ఎక్కడైనా నేషనల్ హైవే పనులు చేపడితే సంవత్సర కాలంలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. కానీ కొత్తగూడెం పట్టణానికి మాత్రం నేషనల్ హైవే మంజూరై పది సంవత్సరాలు అవుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ఇంకెన్నాళ్లకు నేషనల్ హైవే పనులు పూర్తవుతాయో నేషనల్ హైవే అథారిటీ అధికారుల వద్ద కూడా సమాధానం లేదని అన్నారు. ఇక్కడ ఉన్న గత నాయకులకు, ప్రస్తుత అధికార పార్టీ నాయకుల మధ్య నెలకొన్న పర్సెంటేజీల పంచాయతీల వల్లే పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. కొత్తగూడెం పట్టణ,లక్ష్మీదేవిపల్లి ప్రజల కోరిక మేరకు నిర్మాణం తలపెట్టిన ముర్రేడు బ్రిడ్జి రెండవ లైన్ పనులు సైతం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నాయి తప్ప పూర్తికావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముర్రేడు బ్రిడ్జి నుంచి భారీ వాహనాలు వెళ్లే సమయంలో బ్రిడ్జి కుదుపునకు గురవుతుందని తెలిపారు. ఒకవైపు నేషనల్ హైవే పనులు చేపట్టకపోవడం, మరోవైపు ముర్రేడ్ బ్రిడ్జి రెండవ లైన్ పనులు సంవత్సరాల తరబడి అదే పనిగా జరుగుతుండడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు.కాలం చెల్లిన నాయకుల వల్ల కొత్తగూడెంకు ఒనగూరేది ఏమీ లేదని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బీఎస్పీ పార్టీకి స్పష్టమైన అవగాహన ఉందని, అందుకు తగిన ప్రణాళికను సైతం రూపొందించిందని అన్నారు. ఒక్కసారి బీఎస్పీ పార్టీని గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థిగా నిలబడిన తన ఏనుగు గుర్తుపై అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకకు హాజరైన సండ్ర



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 27 ( మనం న్యూస్ ) :**సత్తుపల్లి పట్టణం, ద్వారకపురి కాలనీకి చెందిన నందిపాటి రాంబాబు సోదరుడు సాయిబాబు రవ్యాల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య . వీరితోపాటు వార్డు కౌన్సిలర్ మహమ్మద్ సలీమా ఖతున్ గఫార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ తదితులున్నారు.

# గిరిజనేతరులు నిర్మిస్తున్న భవనాలను ఆపండి

**– 1/70 పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

**– లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** విద్యానగర్ గ్రామపంచాయతీలో గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, యదేచ్ఛగా ఏజెన్సీ గ్రామపంచాయతీలో గిరిజనేతరులు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం అడ్డుకట్ట వేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ హెచ్చరించారు. విద్యానగర్ గ్రామపంచాయతీలో గిరిజనేతరులు చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను వెంటనే నిలిపివేసి గిరిజన చట్టాలైన 1/70, పెసా చట్టాలను పరిరక్షించాలని గ్రామపంచాయతీ ఈఓ బొంతు బాబురావుకు లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. గిరిజనేతర్లు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం చేపడుతుంటే పంచాయతీ అధికారులు, రెవిన్యూ అధికారులు గిరిజనేజర్లకు అమ్ముడుపోయి గిరిజన చట్టాలను తూర్పు పొడుస్తున్నారని వెంటనే గిరిజన చట్టాలను పరిరక్షించి 1/70 యాక్ట్ పరిధిలో నిర్మాణాలు వెంటనే నిలిపియాలని గిరిజన ఇతరులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగిలాల్ నాయక్, బాదావత్ తులసి రామ్ నాయక్, రవి, పరుశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా మాలమహానాడు ఆవిర్భావ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పూల .రవీందర్.మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవా సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఎన్నికల నియమావళి పాటిస్తూ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో మాల మహానాడు జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నటువంటి మాల సోదర సోదరీమణులందరికీ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. కుల మూర్ఖత్వం కోసం కాకుండా కుల ప్రజాస్వామ్యం కోసం మాల మహానాడు పనిచేస్తుంది తెలంగాణ ఏర్పాటులో మాలమహానాడు పాత్ర ప్రత్యేకం మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మాల మహానాడు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని అదేవిధంగా రాబోయే ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే మాలలకు దళితులకు పెద్దపీట వేస్తుందో ఆ పార్టీకు జిల్లావ్యాప్తంగా మాలమహానాడు మద్దతు ఉంటుందని ,ఏ రాజకీయ పార్టీ అయితే మాలలను వంచిస్తుందో, రాజకీయంగా అణగదొక్కాలని చూస్తుందో, ఆ రాజకీయ పార్టీలకు మనుగడ లేకుండా చేస్తామని ,జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాలలో గ్రామస్థాయి నుండి నియోజవర్గ స్థాయి వరకు మాల మహానాడు కమిటీలు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని ,మాలలను నిర్లక్ష్యం చేసిన రాజకీయ పార్టీలకు సమాధి తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల. పుష్పలత ,జనరల్ సెక్రెటరీ లావణ్య ,ఉపాధ్యక్షురాలు కల్పన ,జిల్లా నాయకురాలు కొచ్చర్ల. కమలా రాణి, కొత్తగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు స్వర్ణ లత ,నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ. రాము ,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కార్తీక్ ,కొత్తగూడెం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు సలాం ,శంకర్, జి. వెంకటేశ్వర్లు ,మోహన్ ,సంతోష్ కుమార్ ,ప్రణీత్ ,మహిళా నాయకురాలు కవిత, సుప్రజా, మౌనిక ,విజయలక్ష్మి ,సాయి తేజ తదితర మాల మహానాడు జిల్లా నియోజకవర్గ మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.

# పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** సంప్రదాయ పంటల సాగును విడనాడి రైతులు పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఉద్యాన, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పామాయిల్ లక్ష్యం మేర సాగు చేపట్టేందుకు ఉద్యాన, వ్యవసాయ, గోద్రెజ్, ఆయిల్ ఫెడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ మాసం వరకు 8400 మొక్కలు నాటాల్సి ఉండగా 7147 మొక్కలు నాటామని, మిగిలిన 1253 మొక్కలు ఈ నెలాఖరు వరకు నాటే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. రైతులు ఆయిల్పామ్ పంట సాగు చేపట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని చెప్పారు. పామాయిల్ పంటసాగులో అంతరపంటల సాగు చేపట్టేందుకు అవకాశం ఉన్నందున పామాయిల్ సాగు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు.




లక్ష్యసాధనలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని, రానున్న నెల రోజుల్లో ప్రగతి పరిశీలన తదుపరి బదిలీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రైతులు ఆసక్తి చూపడం లేదని చెప్పిన సమాధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా అందచేయాలని ఆదేశించారు. విధుల పట్ల అంకితభావం ఉండాలని, కారణాలు చెప్పడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యసాధనలో జీరో ఉన్న క్లస్టర్స్ జాబితా అందచేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రగతి వస్తుందని, ఆసక్తి కనబరచకపోతే ప్రగతి ఎలా వస్తుందని ప్రశ్నించారు. మీరు పట్టించుకోవడం లేదు, మా వాళ్లు పట్టించుకోవడం మానేశారని గోద్రెజ్ కంపెనీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతర పర్యవేక్షణ చేయాలని, ప్రగతి రావాలని చెప్పారు. పంట మార్పిడులు వల్ల రైతులకు మేలు జరుగుతుందని, అట్టి సమాచారం ప్రతి రైతుకు చేరాలని చెప్పారు. రానున్న వేసవిలో పంటసాగుపై క్రాప్ బుకింగ్ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఆయ్ఫుడ్, గోద్రెజ్ కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలు రికార్డు చేయాలి

**– వ్యయ నోడల్ అధికారి, సహకార అధికారి యన్ వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** ఎన్నికలు ప్రక్రియలో వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలు రికార్డు చేయాలని వ్యయ నోడల్ అధికారి, సహకార అధికారి యన్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సహాయ వ్యయ పరిశీలన అధికారులు, అకౌంట్స్, వీడియో సర్వలెన్సు, వీడియో వ్యూయింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా రాజకీయ పార్టీలు నిర్వహించు సభలు, సమావేశాలు, ర్యాలీల వివరాలు తీసుకుని, వీడియో రికార్డింగ్ చేయాలని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు ఎన్నికల సంఘం 40 లక్షల రూపాయల వరకు సీలింగ్ విధించిందని, ప్రతి పైసా లెక్కింపు జరగాలని చెప్పారు. 10 వేలకు మించి చెల్లింపులున్నట్లయితే చెక్కు, ఆర్టిజిఎస్, ఆన్లైన్ ద్వారా బదిలీ చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఖర్చులకు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాంకు ఖాతా నుండి మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల పరిశీలకులు మూడు సార్లు తనిఖీ చేసే అవకాశం ఉన్నదని, ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందిగా నమోదులు చేయాలని చెప్పారు. సహాయ వ్యయ నియంత్రణ అధికారులు విధులు చాలా ముఖ్యమని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో మన విధులు తలమానికమని చెప్పారు. ఎన్నికల సంఘు ఆదేశాల మేరకు చట్టపరమైన విధులు నిర్వహిస్తున్నామని చాలా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎప్పటి కపుడు షాడో, అభ్యర్థి ఖర్చుల రిజిష్టర్లు పరిశీలన చేయాలని సూచించారు. వ్యయ రిజిష్టర్లు నిర్వహణపై అభ్యర్థులకు నియోజకవర్గాలలో అవగాహన నిర్వహించాలని చెప్పారు. అన్ని ఖర్చుల వివరాలు ప్రతి రోజు రిజిష్టరులో నమోదులు



చేయాలని చెప్పారు. పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందిగా నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితో ఎన్నికల సంఘ నియమ, నిబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ప్రతి అంశాన్ని వీడియో గ్రఫి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యయ నియంత్రణ కో ఆర్డినేటింగ్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, మాస్టర్ ట్రైనీ నోడల్ అధికారి శ్రీనివాసరావు, యంసియంసి నోడల్ అధికారి శ్రీనివాసరావు, సహాయ వ్యయ పరిశీలన అధికారులు, అకౌంట్స్, టీము, వీడియో సర్వలెన్సు, వీడియో వ్యూయింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**– ఆయన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారు**
**– తిరుమలాయపాలెం గడపగడపకు కాంగ్రెస్ లో పొంగులేటి హర్ష రెడ్డి**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 27(మనం న్యూస్):** నిత్యం జనం మధ్యలో ఉండే పొంగులేటి శీనన్నను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు, కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్ష రెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రధాన సెంటర్లో బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరించారు. ప్రచారంలో భాగంగా ఓ టిఫిన్ సెంటర్ వద్ద కాసేపు మంచూరియా వంట చేసి ఆకట్టుకున్నారు. స్థానికులు ఆయనతో మాట్లాడుతూ..సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సమస్యలున్నా పట్టించుకునేవారు లేరని విన్నవించారు. ఈ సందర్భంగా పొంగులేటి హర్ష రెడ్డి స్పందిస్తూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పొంగులేటి శీనన్న అందరి సంక్షేమం కోసం పాటుపడతారని అన్నారు. అందరూ హస్తం గుర్తుకు ఓటేసి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం



తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎంపీటీసీ గోళ్ల లింగయ్య, కొక్కిరేణి ఎంపిటిసి అంబేద్కర్, నాయకులు తాటికొండ కిరణ్, జాల కిరణ్, డి. రవి, పోట్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆశీర్వాద సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**తరలించిన సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 27 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం లో జీళ్ల చెరువు లో జరిగిన ఆశీర్వాద సభకు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం నుండి రాజకీయాలకు అతీతంగా భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరిపాలన చూసి మూడోసారి అధికారులకు వస్తుందని పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు భారీగా జన సమీకరణ చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపగడపకు చేరాయని ఆయన తెలిపారు పిండి ప్రోలు గ్రామం నుండి ఆటోలో ట్రాక్టర్స్ లో డీసీఎం వ్యాన్ లో భారీగా జన సమీకరణ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు తాతా రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య చామకూరి చిట్టి చామకూరి కిరణ్ చామకూరి శరత్ నాతి పాపారావు పప్పుల తిరపయ్య పదముత్తు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, అక్టోబర్ 27(మనం బ్యూరో):** స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన వైరా నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూం ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ సిసి కెమెరాల ఏర్పాటు చేసినట్లు, ఏర్పాటు చేసిన ప్రతి సిసి కెమెరా పనిచేయునట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 24 గంటల పోలీస్ పహారా ఉండాలన్నారు. తహసీల్దార్ ప్రతిరోజు స్ట్రాంగ్ రూమ్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం వైరా తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లాలోని అందరూ తహసీల్దార్ లతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం లోగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ సందర్భంగా వైరా తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీకాంత్, అధికారులు తదితరులు వున్నారు.

# సదాశివునిపాలెంలో నవరాత్రి ఉత్సవాలు

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 27(మనం న్యూస్):** సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామములో దసరా, నవరాత్రి ఉత్సవములు లో భాగముగా చివరి రోజు బతుకమ్మలను ఎంతో భక్తి శ్రద్దలతో, అమ్మవారిని, ట్రాక్టర్లు లతో, కోలాట నుత్య ప్రదర్శన లతో ఊరేగించి నారు. జాతరును తలపించేవిధంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్ రెడ్డి , ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు, మందపాటి సూర్య ప్రకాష్ రెడ్డి, వినుకొండ వెంకటరమయ్య, కందుకూరి, కృష్ణయ్య, సాకి శ్రీనివాసరావు, సాకి కొండలు, చింతల రవి, తుక దుద్ది మరేశ్వరరావు, నర్సింగ యాదమ్మ, చొప్పరి పద్మ, ప్రశాంతి, కర్నాటి భద్రం, గుదే రాజి, కర్నాటి రాజేష్, మరీదు శివ పాల్గొన్నారు.



# సకుటుంబ సపరివార సమేతంగా...!

**- ఎన్నికల ప్రచారంలో పొంగులేటి కుటుంబ సభ్యులు**

**- నలుగురూ నలు వైపులా ప్రచారం**

**- గడప గడపకూ వెళ్ళి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు వివరిస్తూ ముందుకు....**

**- హస్తానికి ఓటు వేసి పొంగులేటిని గెలిపించాలని అభ్యర్థన**









**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** సకుటుంబ సపరివార సమేతంగా పొంగులేటి ఫ్యామిలీ ఎన్నికల ప్రచారాన్ని షురూ చేసింది.... ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రచారంలో జోరు పెంచింది. ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెట్టించేందుకు ఒకే రోజు పొంగులేటి కుటుంబంలోని నలుగురు ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఖమ్మం రూరల్ మండలంలోని గణేష్ టౌన్ షిప్ లో పొంగులేటి సతీమణి మాధురి ... నేలకొండపల్లి మండలం చెన్నారం, అమ్మగూడెంలో తమ్ముడు ప్రసాద్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరిలో ప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీ లక్ష్మి.... తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు హర్ష రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. అవినీతి బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. హస్తానికి ఓటు వేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమం సాధ్యమని ప్రజలకు వివరించారు. ఇంటింటీ ప్రచారానికి వెళ్లిన పొంగులేటి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తామని హామీ ఇచ్చారు.

# ఇల్లందు సింగరేణి జెకె5 ఉపరితల గనిలో 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలు

**-సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ లో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు**

**ఇల్లందు, అక్టోబర్ 27 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 54 వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని తనిఖీ బృందం శుక్రవారం జెకె 5 ఉపరితల గని లో పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసమావేశకార్యక్రమంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.ఎం( ఎడ్యుకేషన్)ఎన్.వెంకటేశ్వరరావు, జి.యం సేఫ్టీ(రీజియన్) జి.కుమార స్వామి ఏరియా జి.ఎం. జాన్ ఆనంద్ హాజరైప్రసంగించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం కన్వీనర్ ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భద్రత సూత్రాలను ఎల్లప్పుడు పాటిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. అదేవిధంగా ఏరియా జి.యంలు మాట్లాడుతూ భద్రత పక్షోత్సవాల ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు.వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి వివిధ రకాల పోటీల విజేతలకు, ఉత్తమ ప్రమాదరహిత విధులు నిర్వహించిన ఉద్యోగులకు, భద్రత పై అవగాహన కలిగిన ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు. తనిఖీలో భాగంగా గనిలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు రాజమల్లు, సంకర రావు, బాలాజీ నాయుడు, పోశామల్లు తోపాటు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, క్రిష్ణ మోహన్, సదానందం ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా భద్రత అధికారి పి శ్రీనివాసు, పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎం. చిన్నయ్య, ఇతర అధికారులుఉద్యోగులుపాల్గొన్నారు.

**సోలార్ పవర్ ప్లాంట్ నందు 54 వ వార్షికరక్షణపక్షోత్సవాలు..**

సింగరేణి ఇల్లందు ఏరియా లో ఈ నెల 26 నుండి



వచ్చేనెల 03 వరకు జరుగు వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభి0చినారు. ఈ సందర్భముగా కన్వీనర్ యన్. దామోదర్ రావు, జి.యం(వర్క్ షాప్స్), ఇతరఅధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి సోలార్ ప్యానెల్స్, కేబుల్స్, ఇన్వేర్ట రూమ్స్, యస్ యం బి యస్,తనికీ చేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఉద్యోగులందరూ అందరు రక్షణ సూత్రాలను పాటిస్తూ అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్యానల్ క్లీన్ గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా గ్రాస్ కట్టింగ్, మాడ్యులర్ క్లీనింగ్ చేసుకోవాలని అన్నారు. తదుపరివారు సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత పరమైన అంశాలపై అవగాహన కలిగిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జి.యం జాన్ ఆనంద్, ఇతర కమిటీ సభ్యులు పి.రాజీవ్ కుమార్ (డిజియం) మెయిన్ వర్క్ షాప్, కే.చంద్రలింగం (ఎస్.ఇ) ఎస్.టి.పి.పి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు శ్యామ్ ప్రసాద్,రవి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాసు,ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, విజయ శేకర్ బాబు (డిజియం)వర్క్ షాప్, సోలార్ పవర్ ప్లాంట్ ఇంజనీర్ వీరా నాయక్, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



**సత్తుపల్లి అక్టోబర్ 27(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం పరిధిలోని విద్యానగర్ రోడ్ లో బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ ప్రారంభించారు డిసిసిబి జిల్లా డైరెక్టర్ కృష్ణయ్య ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రఫీ కార్యదర్శి అంకుమరాజు జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఉమామహేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు బి ఆర్ ఎస్ నాయకులు హరికృష్ణ రెడ్డి మండల పార్టీ పేషంట్ యాగంటి శీను శంకర్ రావు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



**సత్తుపల్లి అక్టోబర్ 27(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం పరిధిలోని ద్వారకాపురి కాలనీకి చెందిన నంది పాటి రాంబాబు సోదరుడు సాయిబాబా రమ్యల వివాహ రిసెప్షన్ కు కొత్తూరు గ్రామానికి చెందిన తోట భద్రకారరావు కళావతి దంపతుల కుమారుడు అశోక్ ఆశ్రీత ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆయన తోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి పురుషోత్తం, ఒగ్గు జగ్గారెడ్డి, దేశిరెడ్డి కృష్ణారెడ్డి, భీమిరెడ్డి సుధాకర్ రెడ్డి, గోర్లమారి సంజీవ రెడ్డి తదితరులున్నారు....

# ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించండి....

## మతోన్మాదులకు సహకరించే వారిని ఓడించండి, ...

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్....



**సత్తుపల్లి, అక్టోబర్ 27(మనం న్యూస్):** ప్రజాతంత్ర లౌకికవాద శక్తుల గెలిపి దేయంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పనిచేస్తుందని రానున్న ఎన్నికల్లో ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించి మతోన్మాదులను మతోన్మాదులకు సహకరించే పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. సిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం కళాభారతి ఆడిటోరియంలో కొమ్మినేని సుధాకర్ రామకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో కామ్రేడ్ పోటు ప్రసాద్ మాట్లాడుతూ, భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ లౌకికవాదానికి దేశ సర్వమత్వానికి ప్రమాదం ఏర్పడిందని అట్టి మోడీ ప్రభుత్వానికి రానున్న కాలంలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ప్రజల సమస్యల పరిష్కరించకుండా ప్రజలను మభ్యపెడుతూ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ఇబ్బంది పెడుతున్న కెసిఆర్ ను ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు దళితులకు మూడు ఎకరాల భూమి దళిత ముఖ్యమంత్రి దళిత బంధు బీసీ బందు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుద్యోగులకు బృతీలాంటి సమస్యల పరిష్కారంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది అని విమర్శించారు రానున్న ఎన్నికల్లో కేసీఆర్ గర్జించటమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని వివరించారు . సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ, దేశం నేడు అప్రకటితో ఎమర్జెన్సీ లాగా ఉందని మైనార్టీ మతస్తులు పట్ల ఈ దేశంలో మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తూ దేశంలో మైనార్టీ వర్గాలకు అభద్రతాభావాన్ని కల్పిస్తుందని విమర్శించారు .మోడీ పాలన వలన ఈ దేశంలో ధరల విపరీతంగా పెరిగిపోయి .సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు .కెసిఆర్ బి ఆర్ ఎస్ పేరుతో మరొకసారి ప్రజల మోసం చేసేందుకు ఎన్నికల వరాలు కురిపించడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు .ఎన్ని కుట్రలో ఎన్ని కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో మోడీకి కేసీఆర్ కి ఓటమి తప్పదు అని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడారు జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ మాట్లాడారు, ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి యోబు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామలక్ష్మి, తల్లాడ మండల కార్యదర్శి రమేష్ ,మహిళా సమైక్య కార్యదర్శి ఎస్కె రంజాన్, బి ఎం సత్తుపల్లి మండల నాయకులు లక్ష్మీ మహాదేవ, రీరు మండల ఎండిఎం నాయకులు బింగి నాగ వెంకటేశ్వరరావు, పిల్లి బుచ్చాలు, పార్వతి, సైదాబీ, అంజమ్మ, ఉత్పత్ వర్కర్ సీనియర్ అధ్యక్షులు ఖమ్మంపాడు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కోలేటి వెంకటేశ్వరరావు, తాపీ యూనియన్ నాయకులు ఎస్కే రహంతుల్లా ,కుంట వెంకమ్మ ,సిపిఐ మండల నాయకులు దండు జగన్, కొరస వెంకటమ్మ ,పదం శీను ,పదం రాములు, సునీత, తదితరులు పాల్గొన్నారు......

# సింగరేణి ప్రధాన కార్యాలయములో సహపంక్తి భోజనాలు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27(మనంప్రతినిధి) :** దసరా పండుగ, దేవి శరన్నవరాత్రుల సంధర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కొలువై ఉన్న దుర్గామాత గుడిలో శుక్రవారం నాడు సహపంక్తి బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య హాజరై అమ్మవారిని దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులకు దగ్గర ఉండి భోజనాలను వడ్డించారు. ఈ సహ పక్కాపంక్తి బోజనాలలో కార్పొరేట్ పరిధి లోని అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జీఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు, జీఎం టెక్నికల్ సర్వీస్ జీఎస్ రామచంద్రమూర్తి, అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, ఏజీఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, అధికారులు, ఉద్యోగులు, ఆలయ కమిటీ మెంబర్స్ బి.కోటి, మోహన్, సుధాకర్, సత్యనారాయణ, అరుణ కుమారి, శ్రీలత మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.– అమ్మ వారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామరక్షసింగరేణి సంస్థ డైరక్టర్(ఈ ఎం) డి. సత్యనారాయణ రావు శుక్రవారంన కొత్తగూడెం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయములోని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమమును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యత ను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సహపంక్తి భోజనాలకు హాజరై కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎం (సిపిపి) జక్కం రమేష్, జీఎం (ఇంటర్నల్ ఆడిట్) జి. వెంకట రమణ, జీఎం (ఈఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే. బసవయ్య, జీఎం (పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ కవిత నాయుడు, జీఎం (ఐటి) జి. రామ్ కుమార్ రావు, ఎస్ఓ టు జీఎం జీ.వి. కోటి రెడ్డి, ఏజీఎం (ఈఎం) వి.దుర్గాప్రసాద్, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఈ ఎం) కే. వెంకటేశ్వర్ రావు, ఏజీఎం (ఎఫ్ ఏ) ఇంటర్నల్ ఆడిట్ ఈ. భీబత్స, ఏజీఎం (ఫైనాన్స్) కే. సుమలత, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవ రావు, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి. రవీందర్, పిఓ జీకేఓసి శ్రీ రమేష్, మేనేజర్ పివికే.5ఇంక్లైన్ పాలడుగు శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా లోని అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు సూపర్వైసర్, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సరైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్ళండి

**– జిల్లా పోలీస్ వాహనాల అధికారి ఓ.సుధాకర్**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి) :** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 307 ద్విచక్ర వాహనాలు మరియు 07 కార్లు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ వాహనాల అధికారి(ఎంటిఓ) ఓ.సుధాకర్ తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను పొందవచ్చునని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పొంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి సూచనల ప్రకారం ఈ క్లెయిమ్ చెయ్యని వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు. ఈ వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# ప్రాణాపాయ స్థితిలో పూజారి రామచంద్ర మూర్తి

**– సహాయం కోసం ఎదురుచూపు**

**కారేపల్లి, అక్టోబర్27 (మనం న్యూస్):** మనకు మంచి జరగాలంటే ఆలయానికి వెళ్లి దేవుడికి దండం పెట్టుకొని, మన కోరికలను తీర్చమని ఆలయంలో ఉండే పూజారి పూజలు చేస్తారు. అటువంటి పూజారి నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్న వైనమిది. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన పూజారి గుండు రామచంద్రమూర్తి అంటే తెలియని వారు దాదాపుగా ఉండరు. సుమారు 40 సంవత్సరాలుగా పౌరోహిత్యాన్ని నమ్ముకొని కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. సుమారు గత రెండేళ్ల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో గుండెకు శస్త్ర చికిత్స చేశారు. అనంతరం యధావిధిగా ఆలయంలో విధులు నిర్వహించేవారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులోని వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు రామచంద్రమూర్తికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లుగా నిర్ధారించి చికిత్స చేశారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేని రామచంద్రమూర్తి కుటుంబం ఇప్పటికే ఆరు లక్షల 50 వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందజేస్తున్నారు. మరొక 15లక్షల వరకు వైద్య ఖర్చులు అవుతాయని వైద్యులు చెపుతున్నట్లు రామచంద్ర మూర్తి భార్య హైమావతి పేర్కొన్నారు. దాతలు సహాయం చేయాలని కోరుతూ కొంతమంది మానవతా వాదులు సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడంతో పలువురు స్పందించారు. వైద్య ఖర్చులకు డబ్బులు అవసరమయ్యే నిమిత్తం దాతల సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. సహాయం చేయవలసిన దాతలు కారేపల్లి స్టేట్ బ్యాంక్ హైదరాబాద్, ఖాతా సంఖ్య 20030960932(ఎస్బిఐ) ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్ బి ఐ ఎన్ 0020556, ఫోన్ పే, గూగుల్ పే చేయదలచిన వారు 8886887818 (హైమవతి) నెంబర్ కు చేయగలరని కోరుతున్నారు.



## పాలేరులో నిఘా బృందాలు తనిఖీ

**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ఏర్పాటుచేసిన నిఘా బృందాలు పాలేరులో రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం చేపట్టిన ప్రజాశీర్వాద సభలో ప్రముఖుల వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రయాణించిన హెలికాప్టర్, బస్సు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖుల వాహనాలు తనిఖీలు చేసింది. వాహనాల తనిఖీలకు ప్రముఖులు సహకరించినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## భట్టి చేసిన శంకుస్థాపనలకు రంగులు వేశారు...

**వాటినే ప్రారంభించి తామే అభివృద్ధి చేసామనడం హాస్యాస్పదం**

**సిఎల్పి నేత తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య**



**మధిర:** సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలకు రంగులు వేసి ప్రారంభించిన నాయకులు తామే అభివృద్ధి చేశామనడం హాస్యాస్పదమని మల్లు సూర్య విక్రమాదిత్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధిర పట్టణంలోని జిలుగుమాడు గ్రామం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు తిరువేదుల వెంకటేశ్వర్లు, దోర్నాల కృష్ణ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజ లకు వివరిస్తూ భట్టి విక్రమార్క కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఐసిఎంఆర్ వైద్య బృందం ఆధ్వర్యంలో అసిమ్టోమేటిక్ ఫీవర్ సర్వే...

**కరకగూడెం, అక్టోబర్ 27 (మనం న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కరకగూడెం, మోతే ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గ్రామం అశ్వాపురం పాడు గ్రామములో ఐసిఎంఆర్ వైద్య బృందం పూనె వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది.ఈ శిబిరంలో గ్రామస్తులందరికీ అసిమ్టోమేటిక్ ఫీవర్ సర్వేలో భాగంగా రక్త నమూనాలు సేకరించడంతో పాటు జ్వరంతో బాధ పడుతున్న వారికి రక్త నమూనాలు సేకరించి మందులు అందజేయడం జరిగింది.ఇందులో 5 గురికి.ఆర్. డి.టి పాజిటివ్ వచ్చినది.అట్టి వారికి ఏ. సి.టీ కిట్స్ ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో ఐ సి ఎం ఆర్ వైద్య బృందం, వైద్యాధికారి డాక్టర్ దుర్గా నరేష్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ అరుణ్ బాబు, ఏఎన్ఎం రుక్మిణీ, హెల్త్ అసిస్టెంట్స్ కృష్ణ, నరసింహారావు, ఆశాలు పాల్గొన్నారు.



## 5 వేల మందికి అన్నదానం

**నేలకొండపల్లి, అక్టోబర్ 27(మనం న్యూస్):** మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాభిశిల ప్రతిష్ఠను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 20 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వేలాదిమంది భక్తుల సమక్షంలో నాభిశిలను ప్రతిష్టించారు. అనంతరం 5 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. నాభిశిల ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పరిసర ప్రాంత ప్రజలతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మానవత్వం చాటుకున్న డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని దుర్గా టాకీస్(ఓల్ డిపో) దగ్గర టీ అమ్ముతున్న బిక్కుమల్ల.ఉమ (45) కూలి లైన్ కు చెందిన మహిళను స్కూటీ గుద్ది కాలు విరిగి రోడ్ పై పడి ఉండగా పదుల సంఖ్యలో ప్రజలు గుమ్ము కూడి చూస్తూ ఉండగా,అటుగా వెళ్ళుతున్న డా.జి.యస్. ఆర్. చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి ఆ దృశ్యాన్ని చూచిన వెంటనే ఆటో మాట్లాడి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కరుణాకర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరి మానవత్వం చాటుకున్నారు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు మరియు గాయపడిన మహిళా కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు చేరుకుని మంచి వైద్యం అందించాలని డాక్టర్లను మరియు వైద్య సిబ్బందిని కోరారు.



మనం
మహబూబాబాద్

# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

### – రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**తొర్రూరు, అక్టోబర్ 27 (మనం న్యూస్):** ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని భోజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాలోతు రమేష్, యూత్ నాయకులు సందీప్, ప్రతాప్, భాస్కర్, అశోక్, రవి, సాయి, మురళి, నవీన్ లు బీఆర్ఎస్ లో చేరారు. హరిపిరాల గ్రామ శివారు కాశె గూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ హుస్సేన్, షేక్ మదార్ , ఎండీ ఖాదర్, షేక్ ఇమామ్, షేక్ అక్బర్ , ఎండీ ముజీద్ తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్వన్గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ ( పాలకుర్తిలో) దయన్న ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ మాలోతు కాలు నాయక్, నాయకులు కోటి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఅర్ఎస్ లోకి...



**తొర్రూరు, అక్టోబర్ 25: (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం, కాంగ్రెస్ కు చెందిన పలువురు నాయకులు బుధవారం పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సమక్షంలో బి అర్ ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రూపాని ఐలయ్య, రూపాని రాజు, ఇంద్రయ్య, జయబాబూ, లింగన్న, ప్రేమ్ సాగర్, సంపత్, నాగరాజు, వెంకన్న, నరేష్, ఉప్పలయ్య, చైతన్య, నరేష్ తదితరులు ఉన్నారు. వీరంతా ఎంపీపీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, రైతు కోర్డినేటర్ పొడిశెట్టి వెంకన్న, ఉపసర్పంచ్ వెలికట్ట సోమన్న, ఈరెంటి సాయి, వెలికట్ట మధు తదితరుల అధ్వర్యంలో బి అర్ ఎస్ లో చేరారు.పెద్ద మ0గ్యా తండా నుంచి... తొర్రూరు మండలం పెద్ద మ0గ్యా తండా కి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం పాలకుర్తిలో బి అర్ ఎస్ లో చేరారు. వాళ్లకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీకటాయ పాలెం నుంచి...తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం పాలకుర్తి లో బి అర్ ఎస్ పార్టీ లో చేరారు.కాగా ప్రస్తుత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, భారీ మెజారిటీ లభించే విధంగా కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీ లోకి చేరిన వాళ్లకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని మంత్రి మాట ఇచ్చారు.

# రైతుల పై కాంగ్రెస్‌ది కపట ప్రేమ



**కురవి అక్టోబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రైతుల పై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ,కపట ప్రేమ చూపిస్తుందని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ముండ్ల రమేష్, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు,రైతు బంధు ఆపాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన దానికి నిరసనగా నేడు కురవి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతులకు రైతుబంధు,రైతు భీమా,24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు,పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ కేసీఆర్ గారు రైతులను కడుపులో పెట్టి కాపాడుతుంటే,కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పాలిట రాబంధు పాలన తీసుకొచ్చి మళ్ళీ గోస పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది అని మండిపడ్డారు. కేసీఆర్ గారి ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతిగా ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంటు కాటు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు దొడ్డ గోవర్ధన్ రెడ్డి,గార్లపాటి వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల నాయకులు గుడిబోయిన రాంచంద్రయ్య, నూతక్కి నరసింహా రావు,మేక నాగిరెడ్డి,బాణోత్ తుకారాం నాయక్,గార్లపాటి భరద్వాజ రెడ్డి, తోట రమేష్,ఎంపీటీసీలు భోజ్యా నాయక్,చిన్నం భాస్కర్, నాయకులు సంగం భరత్, విజయ్,గణేష్, మల్లికార్జున్,భద్రయ్య, వినోద్,మల్లయ్య,రవి,ప్రసాద్,రపేల, వీరన్న,కృష్ణ,రామకృష్ణ, యుగేందర్, వెంకన్న,వీరన్న,సుందర్,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులిచ్చిన కుట్టు శిక్షణ ట్రైనర్లు



**తొర్రూర్, అక్టోబర్ 27( మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చులకు రాయపర్తి, తొర్రూరు, పెద్ద వంగర కుట్టు శిక్షణ ట్రైనర్లు 10 వేల రూపాయలు జమ చేసి ఇచ్చారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలన సంస్థ, ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఉచిత శిక్షణ కొనసాగుతున్నది. కాగా, శిక్షణ ఇచ్చిన ట్రైనర్లు తమ కృతజ్ఞతను చాటుకుంటూ, చందాల రూపంలో వేసుకొని ఆ మొత్తాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు శుక్రవారం అందచేశారు. తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమ పథకాలను నిలిపివేయమనడం హేమమైన చర్య



**మరిపెడ అక్టోబర్ 27(మనం న్యూస్):** టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నిలిపివేయమనటం హేమ మైన చర్య అని గత 8 సంవత్సరాలుగా రైతులకు అందజేస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషనర్ను కోరడం సిగ్గుచేటని మండల రైతులు శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రధాన రహదారిపై గంటపాటు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు ప్రతి ఏటా ఇచ్చేరైతుబంధు ఇవ్వద్దనిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి ఎన్నికల కమిషనర్ కుఫిర్యాదు చేయడం పట్లకాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంతశ్రద్ధ, ప్రేమ, ఉందో తెలుస్తుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకరైతులకు రైతు బీమా రైతు బంధు 24 గంటల కరెంటు లాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే ఇవన్నీ నిలిపివేస్తారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోమండల రైతులుముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, కిషన్ నాయక్, గణేష్, వెంకటేశ్వర్లు, కోటేష్, దిగజర్ల శ్రీనివాస్, బాలాజీ నాయక్, లతీఫ్, వస్త్రం నాయక్, రాందాస్, బోడ రెడ్యా,ఉప్పలయ్య,ఇద్ధయ్య,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

### తొర్రూరు ఆర్డీవో నరసింహారావు

**మరిపెడ, అక్టోబర్ 27(మనం న్యూస్):** త్వరలో జరగనున్న ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! నామినేషన్ దాఖలు ప్రక్రియ , స్క్రూట్ ని ఉపసంహరణ ,గుర్తుల కేటాయింపు, లపై రిటర్నింగ్ ,సహాయ రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. తాగునీరు ,విద్యుత్ సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బిఎల్ఓ ల సహకారంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సైదులు, ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.





## రెడ్యానాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**కురవి, అక్టోబర్ 27 (మనం న్యూస్):** నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ ముండ్ల రమేష్, బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు కోరారు. కురవి మండలంలోని లింగ్య తండా కె లో కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త రెడ్యానాయక్ గెలుపులో సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేస్తు, అందుబాటులో ఉన్న నేత రెడ్యానాయక్ గారని అన్నారు. రెడ్యానాయక్ గెలిస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి,పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉప సర్పంచ్ ప్రసాద్,పార్టీ సీనియర్ నాయకులు రపేల,వెంకన్న,రామకృష్ణ,యుగేందర్, జగిత్య, పందరీ, రఘు,సుమన్,వెంకన్న,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలయ్య విగ్రహానికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకులు

**పెద్దవంగర, అక్టోబర్ 27, (మనం న్యూస్):** మండలంలోని చిన్న వంగర గ్రామ సర్పంచి జలగం లక్ష్మి భర్త కీ'శే'జలగం. ఉప్పలయ్య 12వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఉప్పలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ జలగం లక్ష్మి మాట్లాడుతూ తన భర్త చిన్నవంగర గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు చేశాడని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంలా భావించి సహాయం చేసేవాడని అన్నారు. తన కుమారుడు జలగం శేఖర్ కూడా సేవా దృక్పథంతో గ్రామ ప్రజలకు అండదండగా ఉంటున్నాడు, నేను నా కుమారుడు బ్రతికినన్నాళ్లు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నామని ఆమె పేర్కొన్నారు. తన కుమారుడు జలగం శేఖర్ మాట్లాడుతూ నా తండ్రి ఆశయాలు చాలా గొప్పవని తన తండ్రి చెప్పిన బాటలోనే నడుస్తున్నానని,ప్రజలే నాకు బలం ప్రజలే నా బలగం అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రావు, గ్రామ పార్టీ లీడర్ పాకనాటి సునీల్ రెడ్డి, సీనియర్ నాయకుడు పాకనాటి సోమారెడ్డి, గ్రామ ఇన్చార్జి శ్రీరామ్ సంజయ్, కుటుంబ సభ్యులు, వివిధ కుల సంఘ అధ్యక్షులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి బీజేపీ చేరాలి..

### ప్రజల దీవెనలతో బిజెపి గెలవాలి

**పెద్దవంగర, అక్టోబర్ 27, (మనం న్యూస్):** ప్రతి ఇంటికి బిజెపి చేరాలి పాలకుర్తిలో బిజెపిని గెలిపించాలి అని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు, శుక్రవారం పెద్దవంగరం మండల కేంద్రంలో బిజెపి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని,గడప గడపను తాకి ప్రజలతో మమేకమౌతున్నామని లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు,బీజేపీ పార్టీ పట్ల తమ అభిమానాన్ని, మద్దతును తెలుపుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈసారి బీజేపీ భారీ మెజారిటీతో గెలిచి సత్తా



చాటుతామని, పాలకుర్తి గడ్డపై కాషాయం జెండా ఎగురుతుందని వ్యాఖ్యానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, నాయకులు తలారి సోమయ్య ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, అక్టోబర్ 27 (మాన్ న్యూస్):** నియంతృత్వ పాలనతో ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ గారడి మాటలతో కుటుంబ పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కొరవి మండల కేంద్రంలో భూపోరాట వాసులతో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా సచివాలయానికి రాకుండా ఏకపక్ష విధానాలతో కుటుంబమే అధికార కేంద్రంగా ఫామ్ హౌస్ సీఎంగా పాలన సాగిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ , ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం గావిస్తూ, కార్మిక వర్గ పోరాటాలను అణగదొక్కుతూ, ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి, తమ గారడి మాటలతో ప్రజలను మభ్యపెట్టే విధానాలు ఎల్లకాలం కొనసాగవని, తెలంగాణ ప్రజలు నయా దొర కేసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని, శాశ్వతంగా ఫామ్ హౌస్ లో ఉండేటట్లు అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తీర్పునివ్వడానికి సిద్ధంగా ఉన్నారని



అన్నారు . పేదలు ఆక్రమించుకున్న భూములకు కొత్త ప్రభుత్వంలో హక్కు పత్రాలు సాధించే విధంగా సిపిఐ ప్రయత్నాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న , జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నే వెంకన్న, గుట్టయ్య, దైద నితిన్, కురాల వీరన్న, నక్క ఉమా, హేమలత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

**దంతాలపల్లి,అక్టోబర్ 27(మనం న్యూస్):**తెలంగాణ రైతుల పై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ,కపట ప్రేమ చూపిస్తుందని బీఆర్ఎస్ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు,రైతు బంధు ఆపాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన దానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు... కాంగ్రేస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతులకు రైతుబంధు,రైతు భీమా,24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు,పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ కేసీఆర్ గారు రైతులను కడుపులో పెట్టి కాపాడుతుంటే,కాంగ్రేస్ పార్టీ మాత్రం రైతుల పాలిట రాబంధు పాలన తీసుకొచ్చి మళ్ళీ గోస



పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది అని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతిగా ఉందని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంటు కాటు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు తొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ వీరబోయిన కిషోర్ కుమార్, గుండే రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే మాలల అభివృద్ధి

**తొర్రూరు, అక్టోబర్ 27 ( మనం న్యూస్):** ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యమని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు సంఘ డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాలలు క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు.మాలల సమస్యల పరిష్కారం,అభ్యున్నతి కై 2006 అక్టోబర్ 27 న అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా తెలంగాణ మాల మహానాడు పురుడు పోసుకుందని తెలిపారు. అంచెలంచెలుగా సంఘం విస్తరించి నేడు జాతీయ మాలమహానాడు గా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామా గా నిలిచిందన్నారు. దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ,మాలల అస్థిత్వమే లక్ష్యంగా



బుద్ధుడు,పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో మాల మహానాడు కృషి ఎనలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యనమల రాకేష్, ఎడ్ల రాజు, యనమాల క్రాంతి, మనోజ్ కుమార్, అనిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్జెసి కూతురి వివాహ నిశ్చితార్థం వేడుక

**ఖమ్మం, అక్టోబర్ 27(మనం న్యూస్):** బి.ఆర్.యస్.పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అదినేత గుండాల కృష్ణ,కవితల కుమార్తె,ఎస్.బి. ఐ.టి.కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల ధాత్రి, వివాహ నిశ్చితార్థం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని అవనిగడ్డ వ్యాపార వేత్త కడవకల్లు నరసింహ రావు, విజయ లక్ష్మి ల కుమారుడు చైతన్యతో శుక్రవారం ఖమ్మం నగరం లోని ఎస్.ఆర్.గార్డెన్స్ ఫంక్షన్ హాలులో అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకకు హాజరైన వారంతా కాబోయే వధూ వరుల కు శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీర్వాదాలు అందించి దీవించారు. తొలుత వేద పండితులు శాస్త్రోత్తం గా మంత్రాలు చదువుతూ నిశ్చితార్థం వేడుకను ఘనంగా జరిపించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అతిథులు కాబోయే వధూ వరుల ను ఆశీర్వదించారు. వీరిలో తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, ఎం.ఎల్.ఎ లు లావుడ్యా రాములు నాయక్, సండ్ర వెంకట వీరయ్య, ఎం.ఎల్.సి. తాతా మధు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ చీఫ్ విప్ సామినేని ఉదయభాను, ఎం.ఎల్. ఎ లు సింహాద్రి రమేశబాబు, మాజీ మంత్రి,ఎం.ఎల్. ఎ పేర్ని నాని,మాజీ ఎం.ఎల్. ఎ పువ్వాడ నాగేశ్వర రావు,ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం సు డా చైర్మన్ వచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ దోరే పల్లి శ్వేత,విద్యా వేత్తలు శ్రీధర్, లక్ష్మణ్, వెంకట రెడ్డి, ప్రభాకర్ రెడ్డిసిపియం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర రావు, ప్రముఖులు ఉన్నారు...

మనం
Follow :
@Manamnews
శనివారం | ఖమ్మం
28 10 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# పాలేరు సభ దృశ్య మాలిక















